నాలుగు పేజీలు అ. పి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 1-6-55 శుక్రవారం

గోలకొండ పత్రిక
సంవత్సరి చందా అ.పి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ 13-0-0
మూడు మాసముల „ 6-12-0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925
రిజిష్టర్ H నెం. 45
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.
సంపుటము 8
సంచిక 132

ఖమ్మంలో గోలకొండ పత్రిక
యిప్పుడు మధ్యాహ్నం గం॥ 2-30 లకే దొరుకును
ఖమ్మంమెట్టులో వారములకొకసారి చుట్టు ప్రక్కల గ్రామాలకు గూడా కావల్సిన అడ్రస్సులు పంపబడును
క్రింది అడ్రసుకు చందాలు అందజేసిన మీ వద్దకు సప్లయి చేయబడును
కారంశెట్టి చిన్ననర్సయ్య
న్యూస్ ఏజంటు కస్బాబజారు,
ఖమ్మంమెట్టు, CRly.

మరట్వాడా ప్రాంతసమగ్ర అభివృద్ధికి వివిధ ప్రతిపాదన

స్వామీజీ నాయకత్వాన ముఖ్యమంత్రితో ప్రతినిధివర్గం చర్చ

హయిద్రాబాద్, జూన్ 9

మరట్వాడా అభివృద్ధికై ఒక విశ్వవిద్యాలయం, ప్రథమ శ్రేణికి చెందిన ఆస్పత్రి ఒకటి ఈ ప్రాంతంలో ఏర్పరచబడాలని ఔరంగాబాదు, మన్మాడ్ లైనును బ్రాడ్‌గేజి చేయాలని మరట్వాడాకు చెందిన అఖిలపక్ష ప్రతినిధివర్గము రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరినది.

స్వామి రామానందతీర్థ నాయకత్వాన ముఖ్యమంత్రిని కలసి ఈ ప్రతినిధివర్గము భూసార పరీక్షణ జలసౌకర్య అభివృద్ధికి వివిధ స్కీముల చేపట్టవలసిన అవసరం కలదని ఈ ప్రాంతంలో వివిధ పరిశ్రమల ఏర్పరచవలసినదిగా విన్నవించినది.

మరట్వాడా డెవలప్‌మెంట్ కన్వెన్షన్‌కు ఇటీవలముఖ్యమంత్రి రామకృష్ణారావుగారిని స్వామి రామానంద తీర్థా ఎస్-కె- నాయక్, బి డి దేశ్‌పాండే, దేవీసింగ్‌చౌహాన్, ఆర్. ఎస్ దీవాన్, హెచ్ జి కైష్ణవ్, జి ఎం. ప్రాంతంతో కూడుకొన్న ప్రతినిధివర్గం లనిచ మరట్వాడా ప్రాంత అభివృద్ధికై కొన్ని పరిపాదనల చేసినది

ముఖ్య మంత్రి రామకృష్ణా రావు గారు ప్రతినిధివరం చెల్లించిన అభిప్రాయాల శ్రద్ధతోవిని దాదాపు ఒక మన్నర గంటసేపు వారు తెలిపిన అంశాలపై చర్చించారు. ఈ ప్రతినిధి వర్గం మరట్వాడా అభివృద్ధికై కొన్ని ప్రత్యేకమైన ప్రతిపాదనల చేసినది మరట్వాడాలో పెద్ద పెట్టున కట్టలు పోయాలని నీటిని నిలువ చేయుటకై లోడ్డుపు స్కీముల అనులవరచాలని మరట్వాడా ప్రాంతమందు భూమిపై పొరలో నీరు తగ్గిపోతున్నదని భూసార పరిరక్షణకై కృత్రిమ లేక సహజ పద్ధతుల ఏమైనా అనువరచాలని ఈ ప్రతినిధివర్గం కోరినది

మరట్వాడాలో ప్రస్తుతము 108 శాతము భూమిమాత్రమే సేటి పారుదల వ్యవసాయం క్రింద ఉన్నది రెండుశాతము అడవులుఉన్నవి అందువల్ల భూసార పరిరక్షణ జలసమృద్ధికై తగుచర్యలు తీసుకొనబడగలది మరట్వాడా భవిష్యత్తు శూన్యంగానే ఉండకుండు పైనకంగా, పూర్తా ప్రాజెక్టుల చేపట్టాలని ఈ ప్రతినిధివర్గం కోరినది- ఇది మరట్వాడా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడగలదని ఉత్సవింపబడుచున్నది మరట్వాడాలో చాలా కొద్ది ఖనిజములు మాత్రమే లభించగలవు ఈ ప్రాంతంలో బొగ్గు గనుల జాడలు లేవు అందువల్ల ఇక్కడి పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి, వ్యవసాయానికి నీరుకుగాను జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు చేపట్టబడవలసిన అవశ్యకత కలదు. ఈ ప్రాంతమందు టెక్స్‌టైల్స్, బందరాలు, వనస్పతి నూనె, యెరువులు తదితర ప్రాజెక్టుల ఏర్పరచవచ్చును.

కోడ్డుట్రాన్స్‌పోర్టు మరియు రైల్వేల పూర్తి ఈ ప్రతినిధివర్గం కెక్కు నూచనలు చేసింది. ముఖ్యంగా మన్మాడు-ఔరంగాబాదులైనును బ్రాడ్‌గేజి చేయాలనీ, పర్లి, మోమినాబాద్, కైజ్ బీడ్, గోరాయి, పైఠన్ మరియు ఔరంగాబాదులైనును చేపట్టాలని ఇందువలన కలిగే ప్రయోజనములు ముఖ్యమంత్రికి తెలుపబడుతయినది రెండవ పంచవర్షప్రణాళికలో వీటికి ప్రాధాన్యమివ్వాలని అభ్యర్థింపబడినది హోలాపూర్, తుల్జాపూర్, ఉస్మానాబాద్, యడ్సీల కలుపుతూ మీటర్ గేజులైనును వేయాలని వీనితో లాతూరు, మరియు లాతూర్ రోడ్డును కలుపాలని కూడా కోరబడింది. తెలైనపోలాపూర్ నుండి భాండ్వాకు సంబంధాన్ని విస్తరచగలదు. ఈ ప్రతినిధివర్గం ఆదిలాబాద్ రాజూరా, మానిక్‌గడ్‌ల కలుపవలెనని కోరినది.

మరట్వాడాలో ఒక విశ్వవిద్యాలయం విస్తరచబడాలని దానిక్రింద వివిధ కళాశాలల మరాట్వాడాలో తెరువాలని, మరాట్వాడా విద్యావిషయకంగా అభివృద్ధిచెందుటకు ఇదితప్పని సరి అని చెప్పబడినది దీనితోపాటు 300 నుండి 500 పడకలుండే ప్రథమ శ్రేణికి చెందిన ఆధునిక ఆస్పత్రి తెరువబడవలెనని వివరించబడినది-

అభివృద్ధి ప్రణాళికల సిద్ధంచేయడంలో పరిత ప్రాంతపు ప్రజల అవసరములు అక్కడి ఆర్థిక స్థితిగతులు దేశపు ఒకప్రాంతం మరొక ప్రాంతపు మధ్యగల స్థాయిభేదాలు ఇతరప్రత్యేక అంశాలను దృష్టిలోనికి తీసుకోవాలని ప్రతినిధివర్గం విన్నవించినది-

ముఖ్యమంత్రి ఈఅంశాలన్నిటిని విని తాము శ్రద్ధగా పరిశీలింపగలమని ప్రతినిధివర్గానికి హామీఇచ్చారు వివిధ ప్లానింగ్ కమిటీలకు ఈప్రతిపాదనల పరిశీలింపవలసిందిగా నోట్సు వ్రాయగలమన్నారు. (ఎ-ఎన్-ఎస్)

ప్రాజెక్టు ప్రాంతాలలో పనివారల కొరత

హయిద్రాబాద్, జూన్ 9

ప్రాజెక్టు ప్రాంతాలలో పని చేయదలచినవారికి ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి రవాణా సౌకర్యాల కలిగించ నిర్ణయించినది

ప్రాజక్టుప్రాంతాలలో కాయకష్టం చేసే పనివారలకొరత అధికంగా ఉన్నది కాంట్రాక్టర్లు, కేవర్కు ప్రాతిపదికపై పనివారల రిక్రూట్ చేసి పంపవలసినదిగా ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి కోరారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి ప్రాజక్టు ప్రాంతాలకు వెళ్ళదలచేవారిని మంగళ, శనివారాలలో రిక్రూట్ చేసుకొనగలరు.

(యు పి ఐ)

ఈతకు వెళ్లగా మృత్యువు

హయిద్రాబాదు, జూన్ 9

దాదాపు ఇరవై సంవత్సరాల వయస్సుగల హుజ్జిరొద్దీన్ ఈతకుమీర్ ఆలం చెరువుకు వెళ్ళి ప్రమాదవశాత్తు మరణించాడు-

ఈ సంవత్సరం హెచ్-ఎస్.సి లో ఇతను రెండవశ్రేణిలో ఉత్తీర్ణుడయినాడు-

ఈవార్త వినగానే హయిద్రాబాదు రాష్ట్రపు ఈతగాండ్లలో జెట్టి అనే పాండుఅను రాములు లక్ష్మీధర్ భటంగర్‌ల వెంటతీసుకొని చెరువుకు వెళ్ళి మృతకాయాన్ని బయటికితీయగలిగాడు. (ఎ ఎన్ ఎస్)

భారత సత్యాగ్రహులకు ఘోరశిక్షలు, జుర్తానాలు

వంజిం మిలిటరీ కోర్టులో విచారణలు

బొంబాయి, జూన్ 9

వంజింలోని పోర్చుగీసు సైనిక న్యాయస్థానంలో జూన్ 1న భారతీయ సత్యాగ్రహులు విచారింపబడి తీవ్రమైన శిక్షలకు గురిచేయబడినట్లు పేడి కక్కడికి వార్తలందాయి.

అజుర్ సింగ్, జోధాసింగ్, కాంతి ప్రసాద్ సింగ్‌లకు 9 సంవత్సరాల కఠిన శిక్షకాంబేండ్లపాటు రోజుకు 10 ఎళ్సాడో (పోర్చుగీసు నాణెంల జరిమానా విధింపబడ్డారు లాహోర్ సింగ్ అప్పు, మోహన్ శ్రీనివాసరావు, మోహన్ సింగ్, జోహార్ సింగ్, కిషన్‌సింగ్, రఘువీరసింగ్‌లకు 8 సంవత్సరాలకఠిన శిక్ష, రెండేళ్ళపాటు రోజుకు 10 ఎళ్సాడోల జరిమానా విధింపబడింది

తాజాకాం ఘాటోజు 4 సంవత్సరాల కఠినశిక్ష రెండేళ్ళపాటు రోజుకు 10 ఎళ్సాడోల జరిమానా విధించబడింది, 15 సంవత్సరాలపాటు అయిన రాజకీయ ప్రత్యేకతలన్నీ కూడా ఉపసంహరించు కోబడ్డాయట.

దయ్యాలలో ఇళ్ళ సోదా

దయ్యాలలో కొన్ని అత్యవసర వస్తువుల ప్రభుత్వానికి లభించడం లేదు. అందుకని కిరసనాయిలు, ఆహార ధాన్యాలు, వనస్పతి నూనెలు మున్నగునానికోసం అధికారులు దయ్యాలలోని ధనవంతుల ఇళ్ళనీ గాలిస్తున్నారు. మందు యీ వస్తువులను ప్రభుత్వానికి అప్పుగా ఇవ్వవలసిందని అధికారులు వర్తకులు మున్నగు వారినికోరారు తమవద్ద అవసరానికి మించిన వస్తువులు లేవని వారు తెలిపారు గా నక్కుజాలక అధికారులు ఇళ్ళనీ సోదాలుచేసేటట్లు కావలసిన వస్తువులు దొరకనందున వాలిసప్లయిగోవాకు ఒక నౌకను పంపారు.

దయ్యాలో కిరసనాయిలు లేక దాదాపు మూడు రోజులయింది దీనితో రెండుదండేలేకుట అయినప్పటికీ అధికారుల సోదాలు ప్రజలను మరింత కష్టాలపాలు చేస్తున్నాయి.

ఇక్కడ మిలిటరీ అధికారులు ఒక సేనను తయారు చేస్తున్నారు. ఇందులో హిందువులకు మాత్రం ప్రవేశం లేదు.

దయ్యాల విమోచనకోసం 15 మంది సభ్యులుగల కమిటీ నిర్వాటు చేయబడింది.

గోవా జాతీయ కాంగ్రెస్ నాయకుడు పీటర్ ఆల్వర్స్ నిన్న బెల్గాం వచ్చి స్థానిక సివిల్ ఆసుపత్రిలోగాయపడిన సత్యాగ్రహులను చూశారు. మరానటిజట్టు సత్యాగ్రహులకై అయిన ఏర్పాట్లు చేయడానికి యీ వేళ సరిహద్దులకు వెళ్ళారు. బెల్గాం గోవా విమోచన కమిటీ తరఫున బారిస్టర్ నాథ్ పాయ్, వెంకన్న (పి-ఎస్-పి నాయకులు) గార్లు నిపాని, ఎల్సాంబా పట్టణం గ్రామాలకు వెళ్ళి కమిక, ఉద్యమాన్ని గూర్చి ఉద్బోధించారు. వీరు 80 బస్తాల ఆహార ధాన్యాలు రు 600 నగదు కనూలు చేశారు.

గోవా పోలీసుల్లో అసంతృప్తి

గోవా సత్యాగ్రహ ప్రధాన జట్టు సత్యాగ్రహులు నలుగురు నిన్న యిక్కడికివచ్చి గోవా పోలీసుల్లో అసంతృప్తి నిర్వహించినట్లు అవసర పరిస్థితుల్లో వారు ప్రభుత్వాన్ని విడిచిపెట్టి రానలరనీ తెలిపారు ప్రజలపైపనకాండ సాగుతూనేఉందనీ చిన్న అనుమానానికూడా ప్రజలను లాకప్‌లో ఎన్నాళ్ళ పరకైనా ఉంచడం మామూలేనని వారు తెలిపారు. ఈ సత్యాగ్రహులు నల్లురకు బురెట్ గాయాలు తగిలాయి. (యు-పి-ఐ)

రష్యాలహృదయాన్ని చూరగొన్న ప్రధాని నెహ్రూ

మాస్కో ప్రజల విశేష ఆసక్తి

మాస్కో, జూన్ 9

మాస్కోకు వచ్చిన రెండు రోజుల్లోగానే భారత ప్రధాని నెహ్రూ రష్యన్ ప్రజలలో విశేషమైన ప్రాముఖ్యాన్ని అభిమానాన్ని సంపాదించుకొన్నారు. నెహ్రూ రష్యన్ ప్రజల హృదయాలు చూరగొన్నారు అని ఇక్కడ అంతా చెప్పుకొంటున్నారు. మాస్కో ప్రజలు నెహ్రూ ఎక్కడకు వెళ్ళినా వేలాదిగా బారులుతీరి అభినందనల తెలుపుతున్నారు. నెహ్రూను చుట్టివేస్తున్నారు. భారత దేశంలో పర్యటిస్తున్నట్లు నెహ్రూ రష్యన్‌లచేతనూ అధిక ఆదరణ పొందుతున్నారు ఇండియా సోవియటు స్నేహం వర్ధిల్లాలి నెహ్రూ జిందాబాద్ నినాదాలు మాస్కో వీధులలో ప్రతిధ్వనిస్తున్నవి.

విదేశపత్రికా విలేఖరులు మాస్కోలో ఏకదేశ నాయకునికి ఇట్టి గౌరవం జరుగలేదని ఇంతటి ప్రాముఖ్యంలభించలేదని చెప్పుకొన్నారు. మాస్కో ప్రజలకు నెహ్రూ అంటే వేలం వెర్రి అయిపోయినది. (యు పి-ఐ)

మాక్స్‌వెల్ టైలర్ రాక

కలకత్తా, జూన్ 9

దూర ప్రాచ్యంలోని అమెరికన్ దళాల కమాండర్ జనరల్ మాక్స్‌వెల్ టైలర్ ఈ ఉదయం కలకత్తా మీదుగా ఢిల్లీకివచ్చారు. ప్రత్యేక అమెరికా సైనిక విమానం అతడు భార్యా సమేతంగా టోకియోనుండి జాక్సిం గ్రన్‌కెళ్ళుతున్నాడు. ఆతడు భారత రాజధాని ఢిల్లీనగరాన్ని చూసే నిమిత్తం నేడు రేపు ఢిల్లీలో ఆగి ఎల్లుండి కరాచీ వెళ్ళుతాడు.

మాక్స్‌వెల్ టైలర్ అమెరికాఆర్మీ చీఫ్‌ఆఫ్ స్టాఫ్ పదవీవిరమణకై వాషింగ్టన్‌కెళ్ళుతున్నాడు. తూర్పుకొరియా యుద్ధంలో పాల్గొన్న అమెరికాఆయుధ సేవాదళాన్ని నడిపించిన కమాండర్

మాక్స్‌వెల్ టైలర్ విలేఖరులతో మాట్లాడుతూ కొరియాలో అంతా ప్రశాంతంగాఉందన్నాడు. ఫాల్కోనా విషయాన్ని అతడు తెలుప నిరాకరించాడు.

ఇండియా-రష్యాదేశాల స్నేహసుహృద్భావాలు

ప్రపంచ కల్యాణార్థమై పెంపొందాలని నెహ్రూ, బుల్గానిన్‌ల ఆకాంక్ష

మాస్కో, జూన్ 9

ఇండియా సోవియట్ దేశాల మధ్య స్నేహ సుహృద్భావాల ఆవశ్యకత ఉభయదేశాల ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు గతరాత్రి భారత రాయబార కార్యాలయంలో ఇవ్వబడిన విందులో తెలుపుకొనబడినవి దీనిలో భారతప్రధాని నెహ్రూ, సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ పరస్పరం ఉభయదేశాలశాంతి అభివృద్ధులకు, సౌభాగ్యాన్ని కోరారు రష్యా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మార్షల్ నికిటా కృశ్చేవ్ ఉభయ దేశాలు హృదయపూర్వకంగా సహకరించాలని, శాంతికై నమ్మకంగా కృషి చేయాలని వాంఛించారు వీరు తమ ప్రసంగంలో ఉభయదేశాలఆదర్శాలు ఒకటేనని, రెండూ ప్రపంచ శాంతి సౌభాగ్యాల ఆకాంక్షిస్తున్నవనీ నిజాయితీతో నమ్మకమైన సహకార సూత్రము ఆవరణలో ఉండి కున్నవని పేర్కొంటూ ఈ దేశాల ప్రజలూ ప్రభుత్వాలూ ఎందుకనంపూర్ణ స్నేహసుహృద్భావాలు పూరు రస్యంతో మెలగరాదు అని ప్రశ్నించారు-

పండిత్ నెహ్రూగారూ దీర్ఘంగామాట్లాడినారు. రష్యన్ నాయకులు పెల్లుబించిన అభిప్రాయాలలో పాలు పంచుకొంటూ భారతప్రజల శుభాకాంక్షల సోవియట్ దేశంపట్ల కలవని హామీయిచ్చారు భారతఅధ్యక్షులు జనరల్ రాజేంద్రప్రసాద్ సోవియట్ అధ్యక్షులు వొరోషిలోవ్‌కు పంపిన సందేశాన్ని చదివివినిపిస్తూ రష్యా భారతదేశాల మధ్య సుహృద్భావసంబంధాలు నాన్నయని సోవియట్ అధ్యక్షులు భారత దేశానికి శాంతి సుహృద్భావాన్ని అధికంచేయుటకు ఉభయ దేశాల స్నేహసంబంధాల దృఢతరంచేసి శాంతి ఉద్యమానికి ప్రోత్సాహమిచ్చుటకు రావాలనికోరారు భారతాధ్యక్షుని సందేశంలో అన్నిదేశాల అభివృద్ధికి సౌభాగ్యానికి శాంతి అవసరమని భారతదేశం విశ్వసిస్తున్నదని ప్రపంచ స్త్రీపురుషులు ఈ ఆశయసాధనకై జరిగేకృషిని బలపరచాలని కోరారు.

గతరాత్రిజరిగిన ఈవిందుమాస్కో పర్యటలోనే ప్రత్యేక ప్రాధాన్యం కలదిగా చెప్పబడుచున్నది ఈ విందులో సోవియట్ ప్రెసిడియం ప్రముఖ సభ్యులందరూ పాల్గొన్నారు

సోవియట్ అధ్యక్షునితో సమావేశం

సుప్రీం సోవియట్ ప్రెసిడియం అధ్యక్షులు మార్షల్ క్లిమెంటీ వొరోషిలోవ్‌తో భారతప్రధాని నెహ్రూ సాంప్రదాయకంగా కలిశారు నిన్న రాత్రి భారత రాయబార కార్యాలయంలో ఇచ్చిన విందులో తొలిసారిగా ప్రధానినెహ్రూ కలసి ఉండిరి నేడు వొరోషిలోవ్ విందిత నెహ్రూకు విందు ఇచ్చారు

సోవియట్ అధ్యక్షుడు భారత ప్రధానికిఇచ్చిన విందు ఇతర సోవియట్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. నేటి మధ్యాహ్నం మాస్కోలో జరుగుచున్న వ్యవసాయ ప్రదర్శనకు భారత ప్రధాని తిలకించగలరు. తర్వాత వీరు ఎలిజబెత్ రాణి జన్మదినోత్సవ సందర్భంలో బ్రిటిష్ రాయబార కార్యాలయం ఇచ్చే గార్డెన్‌పార్టీలో పాల్గొంటారు

నేటిరాత్రి నెహ్రూ గౌరవార్థం సోవియట్ ప్రధాని మార్షల్ నికోలాయ్ బుల్గానిన్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు దీనికి ఇక్కడి విదేశ రాయబారులు విదేశ పత్రికా విలేఖరులు ఆహ్వానింపబడినారు సోవియట్ ప్రభుత్వ నాయకులు ఇందు పాల్గొంటారు మాస్కోలో రేపు ఒక రోజు ఉండి సోవియటు యూనియన్ పర్యటనకు ప్రారంభింపవలెను. రేపు వీరు సోవియటు అధికారులతో వివిధసమావేశాల జరుపవలెను.

విమాన కర్మాగార సందర్శన

రష్యాలో శాంతిమూర్తిగా ఆహ్వానింప బడుచున్న ప్రధాని నెహ్రూ ఈ ఉదయం మాస్కోలోని విమాన కర్మాగారాన్ని దర్శించారు యుద్ధకాలంలో మానవవిధ్వంసానికి పెద్దపెట్టునతోడ్పడే ఇట్టి కర్మాగారాన్ని చూడి ప్రత్యేక ఆసక్తితం ప్రధాని నెహ్రూకు ఇక్కడ లభించినది. కర్మాగారంలోని వివిధ విభాగాల దర్శించడంలో దీనిలో తయారైన రెండు జెట్ విమానాల వీరు పరిశీలించడం జరిగినది. వాటినుండి బాంబులు ఎలా వేయబడేది ప్రత్యక్షంగా ప్రదర్శింప బడినది. ఆ దృశ్యాన్ని కడు ఆదుర్దాతో చూచారు భారత ప్రధాని విశ్వసంక కార్యక్రమంలో ఇంత అభివృద్ధిని సాధింపగలిగిన మానవుని శక్తి యుక్తులు నిర్మాణరంగంలో వినియోగింపబడిన ప్రపంచానికి ఎంత మేలు కలిగి ఉండేదన్న ప్రశ్న ఈ ఫ్యాక్టరీ సందర్శనలో ప్రధాని నెహ్రూకు నిన్నటి దినము గా కలిగి ఉండవచ్చును ఫ్యాక్టరీ డైరెక్టరును వీరు ఇక్కడ తయారయిన విమానాలలో యెన్ని సైనిక అవసరాలు పోయినవి, ఎన్ని పౌర అవసరాలకు వినియోగింపబడినవి అని ప్రశ్నించారు (యు-పి-ఐ)

దేశపు ప్రధాన నగరముల మేయర్లు

త్వరలో కలకత్తాలో సమావేశం

కలకత్తా, జూన్ 9

కలకత్తా, బొంబాయి మద్రాసు నగరముల మేయర్లు ఆయా కౌంసిల్‌లో సమావేశమై తమ నగరముల అభివృద్ధికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పెద్ద మొత్తాలు అలాట్ చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు ఈ ముగ్గురు మేయర్లు ఈనెల 6వ తేదీన కలకత్తాలో సమావేశమవగలరు

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నగర కార్పొరేషన్ల అభివృద్ధి ప్రణాళికలకు ఆర్థిక సహాయాన్ని ఇచ్చుటలో తమ అశక్తతను వెల్లడించినందువల్ల వీరు ఇట్టి చర్య తీసుకొనవలసిన అవసరం విర్పడుచున్నది. (యు పి ఐ)

ఉన్నత పరీక్షల్లో అంధ విద్యార్థుల ఉత్తీర్ణత

హయిద్రాబాద్, జూన్ 9

మెట్రిక్యులేషన్, ఇంటర్, ఎం బి పరీక్షల్లో రాష్ట్రమందు నల్గురు అంధ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

అధికాంధ పాఠశాలవిద్యార్థి గౌస్ డిస్ట్రిక్ట్ మెట్రిక్యులేషన్‌లో రెండవ తరగతిఉత్తీర్ణుడయ్యాడు. చాదర్‌ఘాట్ కాలేజికి సంబంధించిన మహమ్మద్ అహ్మద్ ఇంటర్ పరీక్షలో అరబిక్‌లో పరిగణనకెక్కుకొని రెండవకేటగిరిలో పాసయ్యాడు. కాంకశాశాలకు చెందిన శ్రీబి. వెంకటరెడ్డి 3 వ క్లాసులో పాసయ్యాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం బి ప్రివియస్ పరీక్షలో అబ్జర్వింగ్ అనే విద్యార్థి పాసయ్యాడు

ఇంటర్ నుండి ప్రతిఅంధవిద్యార్థికి భారతప్రభుత్వం 100 రూపాయల స్కాలర్‌షిప్పునిస్తుంది.

బి. ఏ. పరీక్ష పాసయిన నయ్యద్ హుసేన్‌కు బధిరాంధ పాఠశాలలో ఉద్యోగం ఇవ్వబడింది గాని ఇంటర్ గ్రేడ్ మాత్రమే ఇచ్చారట.

డెక్కాడూక్కాలోగల స్కూలువలె అంధవిద్యార్థులు పనిచేసుకొని జీవనోపాధి చూసుకొనేట్లుగా ఒక వ్యవస్థ హయిద్రాబాదులోకూడా ఏర్పాటు చేయాలని ఒక ప్రతినిధి కోరాడు.

(ఎ. ఎన్. ఎస్)

దయ్యా విముక్తి

సత్యాగ్రహ కమిటీ సందేశం

రాజ్‌కోట్, జూన్ 9

దయ్యా విముక్తి సత్యాగ్రహ కమిటి ప్రత్యేకవార్తావహుడు పోర్చుగీస్ కౌన్సిల్‌కు కలియాటకై ఇక్కడి నుండి నేడు బొంబాయి వెళ్ళాడు. ఇతను కౌన్సిల్‌కు కమిటీ సందేశాన్ని అందివ్వగలడు. భారతదేశములోని పోర్చుగీసు స్థావరాల చిన్నగా అప్పజెప్పి వెళ్ళిపోవలసినదిగా తుది హెచ్చరిక ఈ కమిటీ ఇవ్వదలస్తున్నది.

నిన్న దాదాపు ఐదువేల ప్రజల సభ జరిగి అందు ఈకమిటి యోక్కడి నడ- దీనికి అన్ని రాజకీయ పక్షాలు మద్దతు కలదు. వేల సంఖ్యలో బాలంటీర్ల నిదంచేసి దయ్యా విముక్తికయి ఇక సత్యాగ్రహాన్ని నడిపగలదు.

(యు-పి-ఐ-)

సెతల్‌వాడ్ నాయకత్వం లో లా కమిషన్

కేంద్రంచే త్వరలో నియమింప బడగల అవకాశం

కొత్తఢిల్లీ, జూన్ 9

భారత ప్రభుత్వం త్వరలో నియమింపబోయే లా కమిషన్ ఏడుగురు సభ్యులతో కూడుకొని ఉండగలదనీ దీనికి భారతఅటార్నీ జనరలు ఎమ్ సి. సెతల్‌వాడ్ నాయకునిగా వ్యవహరింపగలడని తెలుస్తున్నది.

సెతల్‌వాడ్ కాక ఈ కమిషన్‌లో ముగ్గురు రిటైర్డు జడ్జీలు ఇద్దరు జూనియర్లు, కేంద్ర న్యాయమంత్రాంగపు ఒక సీనియర్ అధికారి ఉండగలరు. ఈ అధికారే కమిషన్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కొన్నినెలల క్రితం భారత ప్రధాని పార్లమెంటులో లా కమిషన్ నియామకాన్నిగూర్చి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించారు ప్రభుత్వం ఎర్పరచే ఈ కమిషన్ రాజ్యాంగం దృష్ట్యా దేశంలో ప్రస్తుతం అమలులోగల వివిధ శాసనాల పరిశీలించి దేశపు న్యాయ వ్యవస్థలో చేయవలసిన మార్పులప్రభుత్వానికి సూచింపగలదు.

ఇట్టి ఉన్నతాధికార కమిషన్ సభ్యులయినవారిని ఎన్నుకొనుటకై భారత ప్రభుత్వం ఎక్కువప్రశ్రద్ధనుతీసుకొనుచున్నది. ఈ కమిషన్ ఏ యే అంశాల పరిశీలించాలో పట్టికతయారుచేస్తున్నది ఈ కారణాలవల్లనే కమిషన్ నియామకం ఆలస్యమవుతున్నది.

ఈకమిషన్ సభ్యులు ఇంకా సెట్టు చేయబడవలసియున్నప్పటికీ దీనిలో ఢిల్లీవిశ్వవిద్యాలయ లా ఫాకల్టీడీన్ ఎస్. నాగేశ్వరాయ్యర్, హైదరాబాదుహైకోర్టు రిటైరింగ్ చీఫ్ జస్టిస్ మిశ్రా తీసుకోబడవచ్చునని చెప్పబడుచున్నది న్యాయ మంత్రాంగంనుండి దీనికి శ్రీ టి. కె సుందరం నామినేటు చేయబడగలరని- (యు పి-ఐ)

ఉభయ నగరాలలో 12 వేల భిక్షుకులు

హయిద్రాబాద్, జూన్ 9

హయిద్రాబాద్, సికింద్రాబాదు నగరాలలో 12 వేలమంది భిక్షుకులున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది వీరిలో కొంతమంది గతిలేక కాక అలవాటున్నట్లే భిక్షాటనంచేస్తున్నట్లు ఈవర్గాలు తెలిపాయి

ఉభయ నగరాలకు 60 మంది భిక్షుకులు మాత్రమేగల ఒక్క భిక్షుకగృహం మాత్రమేగల ఒక్క భిక్షుకగృహం ఉంది. సాంఘిక సేవాశాఖ 10 భిక్షుక గృహాలకై సిఫారసు చేసింది కాని ప్రభుత్వం 150 మంది భిక్షుకులకు వీలుగా ఒక భిక్షుక గృహంఏర్పాటుకు అంగీకరించింది. (యు-పి-ఐ)

ప్రింటెడ్ చీరెలు, బెడ్‌షీట్లు, టర్కిష్ టవల్స్.
for Quality Fabics Shop at
'SAREES' A SPECIALITY
VIJAY SALES Emporium



హరిజనుల పునరుద్ధరణకు కృషి

ఇతర రాష్ట్రాలకంటె హైద్రాబాద్ ఎక్కువచేస్తున్నదని వివరణ

నల్గొండ, జూన్ 9

రాష్ట్ర దళితజాతిసంఘ అధ్యక్షుడు సాంఘిక సేవాశాఖ ఉపమంత్రి అయిన శ్రీ శంకరదేవ్ 6 వ తేదీన యిక్కడ సంఘశాఖకు ప్రారంభోత్సవం చేశారు శ్రీశంకరదేవ్ తన వచనంలో తమ సమస్యల పరిష్కారానికి కట్టిందివనిచేయవలసిందిగా కార్యకర్తలను ఉద్బోధించారు ధైర్యంతో తమ హక్కుల్ని పరిరక్షించుకోవాలనాయన విజ్ఞప్తిచేశారు.

దళితజాతిసంఘ కార్యవర్గసభ్యుడు శ్రీ శాలకదాస్ ప్రసంగిస్తూ భారతదేశంలో ఏ యితర రాష్ట్రాలకంటె హయిద్రాబాద్ ప్రభుత్వం హరిజనుల పునరుద్ధరణకు ఎక్కువ పనిచేస్తున్నదన్నారు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ అంశాలనుండి ప్రయోజనాన్ని పొంది విద్యావిషయకంగానూ, సాంఘిక విషయకంగానూ తమను తాము బాగుపరచుకోవాలని ఆయన హరిజనుల్ని కోరారు. తమ అభివృద్ధికివాస్తవానికి తమ బలంపైనే ఆధారపడాలని ఆయనన్నారు

కాంగ్రెసు యువక, విద్యార్థి సంఘాలు

పి.సి.సి లకు శ్రీమన్నారాయణ సర్క్యులర్

న్యూఢిల్లీ, జూన్ 9

అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు ఒక సర్క్యులర్‌ను పంపిస్తూ యిలా పేర్కొన్నారు

"ప్రస్తుతం భారతదేశంలో కాంగ్రెసు ప్రారంభించినవిగాక అనేక యితర సంస్థలు యువకులు, విద్యార్థుల కార్యకలాపాలపట్ల శ్రద్ధవహిస్తున్నవి అందుకొన్ని జాతీయ పక్షాలకు, మత సంస్థలకు అనుబంధముగా ఉన్నవి- అందు కొన్నిటికి "కాంగ్రెసు" అనుపేరు ఉంటున్నది. అది ఎఐసిసి బలపరుస్తున్నదనే భావాన్ని యివ్వవచ్చును కొన్ని సంస్థల వారు తాము కాంగ్రెసువారమని పేర్కొన్నా ఎఐసిసి తో సంబంధ[illegible]జప్తి నమ్మించవజూస్తారు. వారు మంత్రులు మన్నను కాంగ్రెసు నాయకుల్ని తమ సమావేశాలకు పిలుస్తారు ఇట్టివారిద్వారా మారుతోవను పడరాదని గమనించాలి కాంగ్రెసు యూత్ కాంగ్రెసు మరియు కాంగ్రెసు సేవాదళాన్ని మాత్రమే ప్రారంభించినది. ఇతర యువక మరియు విద్యార్థి సంఘాలతో కాంగ్రెసువారికి సంబంధం లేదు

"పత్రికల పిల్లవాడు"

విద్యార్థులచే మళయాళంలో ఫిల్ము నిర్మాణం

బొంబాయి, జూన్ 9

మళయాళం భాషలో "పత్రికల పిల్లవాడు" అనే పూర్తి నిడివికల చిత్రం తీయబడింది తిరువాన్కూర్-కొచ్చిన్ కళాశాల విద్యార్థులే స్క్రిప్టు వ్రాయడం మొదలు డైరక్షన్ వరకు అన్నివనుల్ని నిర్వహించారు

మహాత్మాజీ మెమోరియల్ అసోసియేషన్ (త్రిచూర్)లోని లలిత కళల విభాగమైన ఆదర్శ కళా మందిరం ఈ పిక్చర్‌ను నిర్మించినది.

ఈ పిక్చర్‌కు డైరెక్టర్, మ్యూజిక్ డైరెక్టర్, కళ్ళారచయిత, ఎడిటర్, ప్రొడక్షన్ మేనేజర్, సెట్ డైరెక్టర్లు- అంతా కళాశాల విద్యార్థులు, వీరు ఫిల్ము నిర్మాణంలో ఏడుమాసం అనుభవంలేని 19 నుండి 22 సంవత్సరాల వయస్సులోగల విద్యార్థులు కెమెరా, సౌండ్ రికార్డింగ్‌లు మాత్రమే అనుభవజ్ఞులు నిర్వహించారు.

ఈ ఫిల్ము వేసవి సెలవులలో నిర్మించబడింది ఈ ఫిల్ము నిన్న బొంబాయిలో ప్రివ్యూ యివ్వబడింది ప్రదర్శనద్వారా వచ్చే మొత్తం దానాలకు కేటాయించబడింది ఇ గ్లీమ్‌లో వ్యాఖ్యానాలు చేర్చి అంతర్జాతీయ ఫిల్ము ఉత్సవానికి దీనిని పంపించాలని కళామందిరం ఆశిస్తున్నది

తత్వం

అదరంకలిసి సృష్టిని ఉపాసించవలెను 'ఆదరముకలిసి పనిచేసెనకము దాని పరిణామమును కల్పుకుని ఆందరం వినియోగించుకుంటాము,' మన సుఖంలో ఇతరులకు భాగమిస్తాము, ఇతరుల సుఖంలో మనం భాగము పొందెదము. ఇటువంటి గొప్పతత్వం భూదాన యజ్ఞంలో ఇమిడివున్నది

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 జూన్ 10

శుక్రవారము

నందికొండ ప్రాజెక్టు

నందికొండప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చే అవకాశములేనట్లు కన్పిస్తున్నదని మొన్న నందికొండ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు శ్రీ కోనూరి కన్నయ్యగారు కావించినప్రకటన ఆశ్చర్యమును గొలుపుచున్నది. నందికొండ ప్రాజెక్టు నిర్మాణమునకు అక్టోబరు నెలలో భారత ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూచే శంకుస్థాపన జరిపింపబడగలదని ఆంధ్ర డిప్యూటీముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డిగారు, హయిద్రాబాద్ పి.డబ్ల్యు.డి. మంత్రి డా॥ జి.ఎస్. మేహ్కోటేగారు ఇదివరలో ప్రకటించియున్నారు. నాగార్జునాచార్యుని నివాసస్థలమై చారిత్రక ప్రసిద్ధిగన్న ప్రాంతమున కట్టుచున్న ప్రాజెక్టుకనుక దీనిని నాగార్జున సాగర్ అని పిలువవలయు ననెడి సూచనకూడ ఆమోదింపబడినట్లున్ను, ప్రథమ ప్రణాళికయందే ప్రాజెక్టు పని చేపట్టబడ నున్నట్లున్ను కూడా ప్రకటనలు వెల్వడి యున్నవి హైద్రాబాద్, ఆంధ్ర రాష్ట్రములకు సంబంధించి దాదాపు 20 లక్షల ఎకరములను సాగుబడికి తెచ్చుటద్వారా ఉభయ రాష్ట్ర సస్యసంపదను అభివృద్ధికితెచ్చెడి నందికొండ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలవల్ల ఆలస్యానికి గురికాగలదని శ్రీ కన్నయ్యగారు కావించినఆరోపణపట్ల ఉభయ రాష్ట్రప్రభుత్వములు ప్లానింగ్ కమిషన్‌లు ఏ మి చెప్పునో చూడవలసి యున్నది.

నందికొండ ప్రాజెక్టును నిర్మించుటకు సూచనకావించినది మొదట హైద్రాబాద్ ప్రభుత్వమే. ఈ ప్రాజెక్టువలన హైద్రాబాద్ రాష్ట్రము వైపు 108 మైళ్ళ పొడవున కాలువ త్రవ్వబడి వరంగల్, నల్గొండ జిల్లాల్లోని భూములు సాగుకు రాగలవు. కావున ఈ ప్రాజెక్టు ఆవశ్యకత హైద్రాబాద్ ప్రజల కెంతయు కలదు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రరాష్ట్రమునకు కూడ యీ ప్రాజెక్టు మిక్కిలి ఉపయుక్తమైనది. కృష్ణానదిపై ప్రధానమైన ప్రాజెక్టు ఇది. ఉత్తర ప్రాంతంలోని అనేక ప్రాజెక్టుకు ఏమాత్రము తీసిపోనిది శ్రీకన్నయ్యగారి అనుమానమే నిజమైనచో దక్షిణాపథంలోని ప్రాజెక్టుల పట్ల ప్లానింగ్ కమిషన్ శీతకన్ను వేయుచున్నదా అని భావింపవలసి రాగలదు

నందికొండ ప్రాజెక్టును గురించి ఉభయప్రభుత్వాలూ వివరాలన్నింటిని తయారు చేసినవి నీటి వినియోగ నిష్పత్తిలోనే ఖర్చు కూడా భరించబడుతుందని తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని విషయములును దాదాపు అంగీకారము నకు వచ్చినట్లే. ఇటువంటి పరిస్థితుల్లో నందికొండ ప్రాజెక్టునకు అనుమతి లభించకపోవుటయను అనుమానము యెందు కేర్పడవలసి వచ్చెనో తెలియకున్నది. హయిద్రాబాదు, ఆంధ్ర ప్రభుత్వములు నందికొండ ప్రాజెక్టును గురించి ప్లానింగ్ కమిషన్‌ను ఒత్తిడి చేయుటలేదని కూడా శ్రీ కన్నయ్యగారు భావించియున్నారు. ఇటువంటి అనుమానములు సృష్టియగుటకు యేమైన కారణములున్నచో వాటిగురించి తగుజాగ్రత్తలు తీసుకొని ఉభయ ప్రభుత్వములు నందికొండ ప్రాజెక్టును సక్రమముగా ప్రారంభించుటకు శ్రద్ధవహించుట అవసరము. ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరములో పడుతున్నది. కావున ఎట్టి అనుమానములకు తావీయకుండ నందికొండ ప్రాజెక్టును నిర్మాణ స్థాయికి తెచ్చుటకై ఉభయ ప్రభుత్వముల నిర్విరామ కృషియే ప్రజల అభిలాష.

ప్రతి జిల్లాకు ఒక సాంఘిక కేంద్రం

మహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెసు ప్రణాళిక

పూనా, జూన్ 9

బొంబాయి రాష్ట్రంలోని ప్రతి సుదాకీ జిల్లాలోను అధమం ఒకటైనా సాంఘిక కేంద్రం నెలకొల్పాలని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక ప్రణాళికను రూపొందించినది ఈప్రణాళిక నవంబరు 14 వ తేదీన ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవంనాటికి పూర్తి కాగలదని, నెహ్రూకు జన్మదిన కానుకగా ఈ సాంఘిక కేంద్రాలు సమర్పింపబడగలవని ఆశించబడుతున్నది.

ఈ ప్రణాళికలో ముఖ్య అంశం ఈ కేంద్రాల్ని ఆయా ప్రదేశాల ప్రజలు శ్రమదానంతో నిర్మిస్తారు

పెద్దల కొట్లాటలో శిశువు మరణం

బొంబాయి, జూన్ 9

బొంబాయి పోర్టులోని గోవా వీధి వ్యాపారి అదలదాస్ ఒక సంవత్సరపు వయస్సుగల జస్సీఅనే బిడ్డ అతనుంబ సభ్యులమధ్య కొట్లాట జరుగుతున్న సమయం క్రిందకు జారిపడి దగ్ధమైనది

అదలదాసుకు అతని తండ్రి భోజ్జలకు డబ్బు వ్యవహారాలపై ఈ తగవు వచ్చింది స్త్రీలుకూడ వాదాలలో దిగారు

వాగ్వివాదాలు పెచ్చుపెరిగి గతయంలో అదలదాసు అబిడ్డను తీసుకొనబోగా అతనితల్లి సూనిబాయికూడ తీసుకొనబోయింది. ఈ పరిస్థితిలో బిడ్డ క్రిందకు పడిపోయి కొంతసేపటికి దగ్ధమైపోయింది

పోలీసులు ఆ శిశువు మృతదేహాన్ని గైకొని అదలదాసును సూనిబాయిని అరెస్టుచేశారు (జీ-పి)

మాస్కోలో మామిడి పండ్లు

తొలిసారిగా సోవియట్ అగ్రనాయకులు తిన్నవైనం

మాస్కో, జూన్ 9

ఆదివారంనాడు యాక్రమిక్ వచ్చిన ఇండియన్ ఎయిర్ ఫోర్సుట్రాన్సుపోర్టు విమానం ఇండియాలోని తుంబి మామిడిపండ్లను నెహ్రూ వీడ్కోలు విందులో తీసుకొనివచ్చింది ఈ విందు జూన్ 22వ తేదీన జరుగుతుంది. ఆఫలములను అవ్వటివరకు పరిరక్షించడానికి సోవియట్ ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తున్నది కాని కొన్నిపండ్లు చెడిపోతున్నవి

కాని సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఖ్రుష్చేవ్, విదేశాంగ మంత్రి మాలటోవ్ మొదలగు సారిగా మామిడిపండ్లను రుచిచూశారు. భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం గత మాసంలో బొంబాయిలోనుండికొన్ని మామిడిపండ్లను తెచ్చింది. (జీ బి)

వెండి తాళానికి రు. 5,300

బొంబాయి, జూన్ 9

నల్గొండజిల్లా ధంచూర్‌గ్రామంలో రు. 30 విలువజేసే ఒక వెండి తాళంకప్ప వేలంలో రు 5,300 లకు తెచ్చినది. ఈ గ్రామంలో నిర్వహించబడే పాడకాలకు ఈ మొత్తం చెందుతుంది దీనిని సనాతన సమితినిర్వహిస్తున్నది

ఈ సమితి హాస్టలు భవనం గత మాసంలో తెరవబడినప్పుడు ఉపయోగించబడిన ఈ తాళం వేలం జేయగా గ్రామస్థులు ఉత్సాహంతో పాడుకొన్నారు

ఆహారంనచ్చక ఖైదీలతిరుగుబాటు

మిసోరి, జూన్ 9

మిసోరిలోని సెయింట్ లూయీ పెనిటెన్షియరీలోని సుమారు 50 మంది ఖైదీలు తమకిచ్చే ఆహారానికి నిరసనగా మంగళవారం రాత్రి ఎదురుతిరిగారు

వారు కిటికీలు తెరచి జర్చీలు విసిరి ప్రక్కలకు నిప్పంటించారు

పరిస్థితిని అదుపులో పెట్టడానికి 100 మంది పోలీసులు రావలసివచ్చింది వారు బాష్పవాయుప్రయోగం చేసి శాంతి దళాల్ని పెలకొల్పారు ఖైదీలు అన్ని జైలులోని మరో భాగానికి మారారు

అగ్ని ప్రమాదంలో స్త్రీ సజీవ దహనం

ఫరుఖాబాద్, జూన్ 9

ఛాత్రపుర్ తహసీల్‌లోని ఒక గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదానికి ఒక స్త్రీ సజీవ దహనం చెందడం 20 యిండ్లు భస్మీపటలం కావడం జరిగింది

ఆస్త్రీ వంట చేస్తుండగా మంట అంటుకొన్నది. కొద్దిగాలి వీచి కొద్ది నిమిషాలలో నిప్పు ఆ ప్రాంతమంతా చుట్టివేసింది.

బోటు ప్రమాదంలో 30 మంది మృతి

అలహాబాద్, జూన్ 9

ఇక్కడికి 10 మైళ్ళ దూరములో గల సహీదాగాం అనుచోట నిన్న గంగానదిలో ఒకబోటు కక్కిందులై మునిగిపోవడంవల్ల 30 మంది స్త్రీలు ఒక పిల్లవాడు దగ్ధమైపోయినట్లు యిక్కడికి చేరినవార్తలవల్ల తెలుస్తున్నది. అనలు యీ బోటులో 61 మంది ఉన్నారు

వీరంతా పశుగ్రాసం సంపాదించేందుకై గడ్డిభారతో నదిదాటి వెళ్ళివస్తున్నారు.

ప్రమాదవార్త తెలియగానే రక్షక దళంవారు వెళ్ళి నదికి 30 శవాలను బయటికి తీశారు. ఈ గ్రామపజలు ఎప్పుడూ గడ్డిభారతో నదిదాటి వెళ్ళుతూనే ఉంటారు కాని నిన్న బోటు పై ఇరువు ఎక్కడకై యీ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది (యు-పి-ఐ)

కాన్పూరు సమ్మెస్థితి

ఇప్పటికి 39 రోజులనుండి సాగుతున్న సమ్మె

కాన్పూరు, జూన్ 9

కాన్పూరులో వస్త్ర కార్మికులు సమ్మెప్రారంభించి ఇప్పటికి 39 వ రోజు గడుస్తున్నది. కాని సమ్మె పరిస్థితి ఏమీ మారినట్లు కనిపించడంలేదు

లేబర్ కమీషనర్ వెల్లడించిన వివరికా ప్రకటన ప్రకారం 12728 మంది కార్మికులు ఉద్యమపు బరిలోకి హఠాత్తుగా దిగారని తెలుస్తున్నది. సమ్మెదారులు పనిలోకి వచ్చేవారిని అడ్డుకొనుచున్నారు. పరిస్థితిమాత్రం ప్రశాంతముగానే ఉంది.

లింగాల సెటిల్మెంటు

పోలీసులనుండి సాంఘిక సేవాశాఖ నిర్వహణకు మార్పిడి

హైద్రాబాద్, జూన్ 9

హైద్రాబాద్ రాష్ట్రములో చివరకు మిగిలిఉన్న ఒకే ఒక పేర్కొన్న ఆశ్రమవాసుల సెటిల్మెంటు కూడా పోలీసు అధీనంలోనుండి సాంఘిక సేవాశాఖ యాజమాన్యానికి మార్చబడింది. ఈసెటిల్మెంటు మహబూబ్ నగర్ జిల్లా లింగాలలో ఉంది,

ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారి సమక్షంలో పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్ యీ లింగాల సెటిల్మెంటు నిర్వహణ బాధ్యతను సాంఘిక సేవాశాఖ డైరెక్టరు కె ఎ గఫూర్‌కు అప్పగించారు

ఈ సెటిల్మెంటులోగల 1200 కుటుంబాలకు కల్పించవలసిన సౌకర్యాలను గూర్చి ముఖ్యమంత్రి సాంఘిక సేవాశాఖాధికారులతో చర్చించారు

అసలు హైద్రాబాద్ రాష్ట్రంలో ఇటువంటి సెటిల్మెంట్లు రెండున్నాయి- అందులో మొదటిది ఔరంగాబాద్ జిల్లాలోఉండేది అది కూడా కొన్ని సంవత్సరాలక్రితమే రద్దయింది (యు పి ఐ)

చైనాభాషలో గీతాంజలి

న్యూఢిల్లీ, జూన్ 8

చైనా భాషలోకి తర్జుమా కావించబడి త్వరలోవెలువడిన భారతీయ ప్రసిద్ధి గన్న కవి రవీంద్రనాథ ఠాగూర్ రచించిన గీతాంజలి ఒకటి, దీనిని హీపింగ్-సిన్ తర్జుమా చేశాడు

ఇదికాక బాలాతన రక్తసాక్షి అను గ్రంథము, బిరేన్ అను వ్రాసిన రాంగ్‌టూట్ అను నవలకూడా చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి.

గోవా సత్యాగ్రహం

జననంఘం వాలంటీర్లచేగూడాలన్నో, జూన్ 9

గోవావిముక్తి సత్యాగ్రహంలో పాల్గొనడానికి భారతీయ జననంఘం బట్టలను తయారవడానికి నిశ్చయించింది ఈవిషయాన్ని వెల్లడిస్తూ అఖిలభారత జననంఘకార్యదర్శి అఖిలబిహారీలాల్ యి ఒక ప్రకటన చేశారు

ప్రథమబట్టు సత్యాగ్రహులను జననంఘం పూనాలోనుండి జూన్ 23 న పంపుతుంది. ఇదే భారతీయ జననంఘ స్థాపకులు డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ చనిపోయినదినం (యు-పి-ఐ)

సంపత్తిదాతల ఏడవ జాబితా

హైద్రాబాద్, జూన్ 9

హయిద్రాబాదు రాష్ట్రంలో సంపత్తిదాతల 7 వ జాబితాలో యీ క్రిందివారిపేర్లు ప్రకటింపబడ్డాయి. పి సి సి కార్యదర్శి తులసీరాం కాంబ్లే, భగవాన్‌దాస్ మహేతీ, ఎస్ వి గవ, కేశవశర్మ, బాలకృష్ణ లాహోటీ (మార్వాడీ షెడ్), చానన్ లాల్ విజయవర్గీయ, ఎస్ ఎన్ శోయా, సూర్యాదేవి సోమా.

శ్రీ ఎల్లేకర్ కుమారుని వివాహం

హైదరాబాద్, జూన్ 9

డిప్యూటీ హోంమంత్రి శ్రీ త్రినివాసరావు ఎల్లేకర్ కుమారుడు శ్రీ వినాయకరావు వివాహం జూ॥ పుల్లన్న గారి మంగళాలో యీ ఉదయం జరిగింది రాష్ట్రమంత్రులు ఉన్నతాధికారులు వివాహ మహోత్సవానికి హాజరయ్యారు

కుటీరపరిశ్రమల అభివృద్ధి

సమూనా కేంద్రాలస్థాపన

న్యూఢిల్లీ, జూన్ 9

వివిధరాష్ట్రాలలో కుటీరపరిశ్రమల అభివృద్ధికై, 26 సమూనా కేంద్రాలు నెలకొల్పడానికిగాను, ఒక పథకాన్ని సమాజవికాస కార్యక్రమ నిర్వహణ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది కుటీరపరిశ్రమల అభివృద్ధిద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగావకాశాలు కల్పించడమే యీ పథకంలక్ష్యం. ఈ సమూనా కేంద్రాలను నిర్వహించే సమాజవికాస కార్యక్రమ నిర్వహణ సంస్థవారు రాష్ట్రాల అభివృద్ధిశాఖ కమీషనర్లకూ, వికాస కార్యక్రమాల డైరెక్టర్లకూకూడా యీ విషయమై ఒక ఉత్తరువుకూడా జారీచేశారు

ఆయాప్రాంతాలలోలభ్యంకాగల వస్తుసామగ్రి, స్థానికనైపుణ్యం, రవాణా, వార్తాసౌకర్యాలు- వీటన్నిటినీ పరిశీలించి యీ కేంద్రాలను నెలకొల్పడానికై స్థలాలనిర్ణయిస్తారు. కుటీర, చిన్నరకంపరిశ్రమలు త్వరితంగానూ, సులభంగానూ పెంపొందడానికి వీలుగా, త్వరపాయారంగంలో బాగా అభివృద్ధిచెందిన ప్రాంతాలనే, వీలైనంత వరకూ నిర్ణయించాలని యీ సంస్థ సూచించింది ఈయోజనయూ ఆధారంగాతీసుకొని, ఈ సంస్థ అప్పుడే ఒక శాస్త్రీయశాఖికాకార్యాచరణ చేసి, ఆయారాష్ట్రాలకు అందజేసింది. చిన్నరకం పరిశ్రమల అభివృద్ధికై, 30 గ్రామాలగల ఒక సమాజవికాస కార్యక్రమకేంద్రాన్ని నిర్ణయిస్తారు. ఈ కేంద్రాలను తిరిగి, ఇరవయ్యేసి గ్రామాలుగల 15 కూటములుగా విభజిస్తారు కుటీర, చిన్నరకం పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలు తూపొందించడానికి, వాటి నిర్వహణలో తోడ్పడడానికి గాను ప్రతికూటమికీ ఒకకమిటీని నియమిస్తారు ప్రణాళికారచనలోనూ, ప్రణాళికాకారం పొందడంలోనూ, ధనాన్నీ, మానవసంపదనూ సేకరించి, వినియోగించటంలోనూ యీ కమిటీతోడ్పడుతుంది. కూటములలోవున్న యీకమిటీల కార్యకలాపాలను సమన్వయపరిచి సమగ్రమైనపథకాలను రూపొందించడమే కేంద్ర స్థాయిలోని కమిటీ కర్తవ్యం

ప్రతి సమూనా కేంద్రంలోనూ యీ సంస్థ పరిశ్రమలశాఖకు చెందిన ఒక ఉద్యోగిని నియమిస్తారు వీరు తరభివృద్ధికై నిర్ణయించిన, వికాస కార్యక్రమ ప్రాంతంలో ఉద్యోగంలో జేరేముందు ఒక నెలపాటు మాతూలుగా పొందే శిక్షణతోడు, యీఉద్యోగికి బొంబాయిలో మరో రెండునెలల పాటు శిక్షణయిస్తారు. అఖిలభారత ఖాదీ, గ్రామీణపరిశ్రమల బోర్డూ- అఖిలభారత కుటీర పరిశ్రమలబోర్డూ, అఖిలభారత చేనేతపరిశ్రమలబోర్డూ- వీటినహాయ, సమాకారాలతో, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ బొంబాయిలో శిక్షణశిబిరాలుచేస్తారు సమూనా కేంద్రములలో పరిశ్రమల తీవ్రతరాభివృద్ధి కృషిలోపాల్గొనాలి ఉద్యోగికి చిన్నరకం పరిశ్రమల ప్రాంతీయడైరెక్టరూ, పైన పేర్కొనిన బోర్డుల ప్రాంతీయ లేదా స్థానిక ప్రతినిధులూ, ఆ రాష్ట్రపు పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరులయొక్క సహకారం లభిస్తుంది

ఈ సమూనాకేంద్రాల స్థాపనవల్ల ఖాదీ, గ్రామీణపరిశ్రమలబోర్డు చిన్నరకం పరిశ్రమలబోర్డు అఖిలభారత చేనేత పరిశ్రమబోర్డు వీటి కార్యకలాపాలతో, సమాజవికాస కార్యక్రమ నిర్వహణసంస్థ వారి కుటీరపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపర్చడ తుపుతుంది

మహోన్నత భవన నిర్మాణం

న్యూయార్క్ నగరంలో 10 కోట్ల డాలర్ల ఖర్చుతో

న్యూయార్క్, జూన్ 9

ప్రపంచంలోకెల్లా పాల పెద్దది, అధిక వ్యయంతో కూడినదీ అయిన భవనం 10 కోట్ల డాలర్ల ఖర్చుతో 9 ఎకరాల స్థలంలో న్యూయార్కు పెన్సిల్వేనియా రైల్ రోడ్ స్టేషన్‌వద్ద నిర్మించబడుతుంది ఇది ఎంపైర్ స్టేట్ భవనంకంటె చాలపెద్దగా వుంటుందని ప్రకటించబడింది

ఇక్కడ శాశ్వత ప్రపంచ ప్రదర్శనం వుంటుంది విదేశ ప్రభుత్వాలు, సంస్థలు శాశ్వత ప్రదర్శనాలు ఏర్పాటుచేసుకోవచ్చు,

హైదరాబాదు భట్టురాజ సంఘము

ప్రథమ మహాసభ

హైద్రాబాద్, జూన్ 9

హైదరాబాదు భట్టురాజ సంఘ ప్రథమమహాసభ గతనెల 22, 23 తేదీలలో మహారాజా కిషన్‌ప్రసాద్ దేవిడీ హరీబావులీ (హైదరాబాదు) లో ఆయుర్వేద విశారద శ్రీ గూడూరి బాలకృష్ణరాజుగారి అధ్యక్షతన జరిగినది

డాక్టరు: ఎం. శ్రీ మూర్తి రాజుగారు మహాసభను ప్రారంభించిరి

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె వి. నరసింగరావుగారు మహాసభకు తమ సందేశమును పంపిరి.

హైదరాబాదుప్రదేశ్ వెనుకబడిన వర్గముల సంఘాధ్యక్షులు శ్రీ బొజ్జం నర్సింలుగారును, పురపాలక సంఘ డిప్యూటీ మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారును, శ్రీ వెంకటాచలం ఎడ్వోకేటుగారును తమతమ శుభాకాంక్షలను తెలిపిరి

మహాసభ అధ్యక్షులు ఉపన్యసించుచు జాతీయులు తమలోని భేదభావములను మూలకుద్రోసి ఐకమత్యముతో జాత్యభివృద్ధికై పాటుపడవలసినదిగా సభికులను కోరిరి ప్రధాన కార్యదర్శి శ్రీ ఓంకారం రఘునాథరాజు తమ నివేదికలో ఈ జాత్యభివృద్ధికై పూర్వము పాటుపడిన సంఘముల సంక్షిప్త చరిత్రను తెలుపుచు సంఘ మింతవరకు సాధించిన విజయములను, పేర్కొనుచు భావి కార్యక్రమమును తెలుపుచు ఆ కార్యక్రమము సమంజసమవుటకై ఆర్థిక మొత్తములో విరాళము లీయవలసినదిగా జాతీయులను కోరిరి-

మైసూరు ప్రభుత్వపరిశ్రమల సూపరింటెండెంటు శ్రీ అర్యమూర్తి గారు బొంబాయి కార్మికుల అధికారి శ్రీ ఎల్ బి. మహేశ్వర్‌గారు సభికులకు కర్తవ్యబోధ చేసిరి ఈ రెండవవారు హాస్టలుఖర్చుకై 25 రూ॥ ల విరాళము కూడ వాగ్దానము చేసిరి

మధ్యాహ్నము 3 గంటలకు మహిళా సభ శ్రీమతి గుండాభట్టు చెన్నమాంబగారిఅధ్యక్షతనజరిగెను సాయంకాలము 6 గంటలకు జరిగిన మహాసభా ద్వితీయ సమావేశములో చేయబడిన తీర్మానములలో ముఖ్యమైనవి ఇవి.

ఇటీవలనే బ్యాక్వర్డ్సుక్లాసెస్ కమిషన్‌వారు కేంద్రప్రభుత్వమునకు చేసిన సిఫారసులను ఆచరణలో పెట్టవలసిన దిగను, వెనుకబడినవారి అభివృద్ధికై ఇతోధిక శ్రద్ధ వహింపవలసిన దనియు భట్టురాజజాతికి ఇతరవృత్తు లేవియు లేనందున ఉద్యోగము లిచ్చుటలో ముఖ్యముగా ఉపాధ్యాయపదవు లిచ్చుటలో ప్రాధాన్యము ఇయ్యవలసినదిగ ప్రభుత్వమును ఈ మహాసభ కోరుచున్నది

2 బాల్య వివాహముల పద్ధతిని, బహుభార్యత్వ పద్ధతిని నిరోధింపవలెను.

ప్రస్తుతము హైదరాబాదు, ఆంధ్ర మైసూరు భట్టురాజ సంఘములనుకలిపి దక్షిణ భారత భట్టురాజసంఘనామాఖ్య నేర్పరచి కాలక్రమముగా అఖిలభారత నామాఖ్యను యేర్పరచవలెను

ఇంతేకాక ఈ సమావేశములో సంఘ నియమావళి కూడ ఆమోదింపబడినది. కుల మత విద్వేషములకు తావియకుండునట్లుగను రాజకీయములందు పాల్గొనకుండునట్లుగను నియమావళియందు జాగ్రత్త తీసికోబడినది.

23వ తేదీ సోమవారమువాడి సమావేశములో హకిం మూతాజి రాజురాజుగారు తమ్మాకనంవత్సరమునకై సంఘాధ్యక్షులుగ ఎన్నుకోబడిరి

ఈ మహాసభయందు ఆంధ్ర, మైసూరు,బొంబాయి,హైదరాబాదులలోని మూలమూలనుండి నాయకులును, ప్రతినిధులును వందలసంఖ్యలో స్త్రీలు పురుషులును పాల్గొని భట్టురాజ సంఘ జయగానముతోడను, కరతాళ ధ్వనులతోడను మహాసభను జయప్రదముగా నిర్వహించిరి

రైలుబోగీలో ఉపిరాడక స్త్రీమృతి

కాశీ, జూన్ 9

మూడవ క్లాసు రైలుబోగీలో ఎక్కిన ఒక 60 సంవత్సరాల ముదుసలి స్త్రీ బోగీలోని జనసమ్మర్దంలో నిలువలేక ఊపిరాడక మరణించింది

డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ నుండి అనుదునతి స్త్రీ శవాన్ని పోలీసులు ఇక్కడ బయటికి తీశారు.

శ్రీరావుల కృష్ణారెడ్డి అరెస్టు

ధర్మసాగరం హత్యకేసు సందర్భంగా

కొత్తగూడెం, జూన్ 9

గత 18 నెలలనుండి పరారీలోఉన్న శ్రీ రావులకృష్ణారెడ్డి అనువాకనిని గత వారం వరంగల్ పోలీసులు అరెస్టు చేశారు ఈ యన ధర్మసాగరం హత్యకేసు సందర్భంలో పోలీసులనుండి తప్పించుకతిరుగుతున్న విషయం పాఠకులెరిగినదే

జాతీయ మజ్‌దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సమావేశం

సికింద్రాబాద్, జూన్ 9

సికింద్రాబాదు డివిజన్ జాతీయ మజ్‌దూర్ యూనియన్ సమావేశం 11, 12 తేదీల్లో జా॥ ఎస్. ఎం. జయసూర్య అధ్యక్షతన కాజీపేటలో జరుగుతుంది భారత రైల్వే మెన్ జాతీయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామి యీ సమావేశాన్ని ప్రారంభిస్తారు. దాదాపు దీనికి 300 మంది ప్రతినిధులు హాజరుకాగలరని తెలుస్తున్నది (ఎ. ఎఫ్. ఎస్)

పూనానగరంలో నిరుద్యోగం

నగర కాంగ్రెసుచే వివరాల సేకరణ

పూనా, జూన్ 9

పూనా నగరంలో నిరుద్యోగ తీవ్రతపై నగర కాంగ్రెసు కమిటీ త్వరలో ఒక సర్వే ప్రారంభిస్తుంది.

నగర కాంగ్రెసు కమిటీతీసుకొన్న నిర్ణయం ప్రకారం కాంగ్రెసు వాలంటీర్లుయింటింటికి వెళ్ళివనగరంలోని వివిధ రకాల నిరుద్యోగుల వివరాలు సేకరిస్తారు

ఎల్క్ట్రిక్ టూత్ బ్రష్

టోకియో, జూన్ 9

పండ్ల పళిరుతు నాశనం కానీయకుండా కాపాడగల విద్యుచ్ఛక్తితో నడుపబడే టూత్‌బ్రష్‌ను టోకియో దంత కళాశాల లేబర్ రేటరీలో కనుగొన్నారు ఈ టూత్‌బ్రష్ మామూలు టూత్ బ్రష్‌వలెనే ఉంటుంది ఒక బ్యాటరీకి ఇది అనుబంధింపబడి ఉంటుంది దీనిపిడ్వారా ప్లోరిన్‌నుండి 20 మైక్రోయాంపర్ల విద్యుచ్ఛక్తిని ప్రవహింపజేయడంద్వారా అది పళిరుళ్ళను, వంటిపై పూతను గట్టిపరిచి పండ్ల వ్యాధులు రాకుండాచేయగలదట

ఇండియా-పాక్-యు. కె. నౌకా సమావేశం

బొంబాయి, జూన్ 9

బొంబాయిలోని నౌకా వర్గాలలో ఇండియా-పాకిస్తాన్-బ్రిటన్ నౌకా సమావేశ నిర్ణయ ప్రకటన ఆలస్యం కావడం పట్ల ఆందోళన వెలిబుచ్చబడుతున్నది.

ఈ సమావేశం సోమవారంనాడు లండన్‌లోజరిగింది మంగళవారంనాడు కూడా సమావేశమై ఇండియన్ భూభాగంనుండ

నందికొండ ప్రాజక్టు పని ప్రారంభం

ఆంధ్ర ప్రభుత్వంచే ఈ ఏటి బడ్జెటులో రు. 1 కోటి మంజూరి

కర్నూలు, జూన్ 9

నందికొండ ప్రాజక్టుపై ప్రస్తుత బడ్జెటులో రు 1 కోటి ప్రారంభ ఖర్చును ఆంధ్ర ప్రభుత్వం మంజూరి చేసింది కేంద్రప్రభుత్వ మంజూరిపై ఎదురుచూస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రాజక్టు నిర్మాణపని ప్రారంభిస్తున్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈనెల చివరి వారంలో ప్రాజక్టుగల ప్రదేశాన్ని శంకుస్థాపన చేస్తారు.

డా॥ ముదలియార్

ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీలో పాల్గొన్న ఇండియాకు పునరాగమనం

బొంబాయి, జూన్ 9

8 వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీలో పాల్గొన్న భారత ప్రతినిధివర్గ నాయకుడు డా॥ ఎ ఎల్. ముదలియార్ జెనీవానుండి విమానంలో బొంబాయికి నిన్న తిరిగివచ్చారు.

మెక్సికో సమావేశంలో తీసుకొన్న అడిన ముఖ్య నిర్ణయాలలో మలేరియాను ఈ ప్రపంచంనుండి తొలగించడం అణుశక్తి శాంతియుత ఉపయోగ ఉద్యమంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ పాల్గొనడం, ఈ సంస్థకు "యునెస్కో"కు సాంకేతిక మరియు ఆర్థిక విషయాలలో సహకార్యాన్ని సాధించడం గలవన్నారు

ఈ సమావేశానంతరం డా॥ ముదలియార్ "యునెస్కో" కార్యవర్గ అధ్యక్షుని హోదాలో వాషింగ్టన్ వెళ్ళారు.

ఆయన నేడు మద్రాసుకు బయలుదేరి వెళ్ళారు

ఆంధ్ర ప్రజాపార్టీ సమావేశం

కాంగ్రెసులో విలీనంఅయ్యే విషయం చర్చించడానికి

కర్నూలు, జూన్ 9

ఆంధ్ర ప్రజాపార్టీ, దానికానన సభాధ్యక్షుడు కాంగ్రెసులో విలీనంఅయ్యే ప్రశ్నను పరిశీలించడానికిగాను ఈనెల మూడో వారంలో గుంటూరులో సమావేశమౌతున్నారు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ సమావేశానికి అధ్యక్షతవహిస్తారు.

పార్టీ కార్యదర్శి శ్రీజత్తిన రాజు కృష్ణారెడ్డి మంత్రి వర్గంలో పార్టీ ప్రతినిధి నియామకంపై అసంతృప్తి చెంది రాజీనామా యివ్వడాన్ని ఈ సమావేశం పరిశీలిస్తుంది.

గాంధీజీ మార్గమే శరణ్యం

హజారీబాగ్‌లో శ్రీ ఢేబర్ వివరణ

హజారీబాగ్ జూన్ 9

దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి కాంగ్రెసు సామ్యవాద సమాజ నిర్మాణానికై ప్రయత్నిస్తున్నదనీ దేశపు సామూదాయిక అభివృద్ధివలన కలిగే ఫలితాలను అందరూ అనుభవించేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఇక్కడ నూచించారు.

శ్రీ ఢేబర్ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల సిద్ధంచేసి అమలు పరుస్తుండటంవలన కలిగే మేళ్ళను వివరించారు "ప్రజం చం నిర్మాణాత్మకంగాను శాంతియుతకరమయిన ఆయుధాల సృష్టించడంలోను చాలా అభివృద్ధిచెందినది. కాని భారతదేశము ఆందోళనపడవలసిన పనిలేదు గాంధీజీచూపినమార్గమే మనకు అవధార్యమైనది" అని వక్కాణించారు. ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షునకు జిల్లాకాంగ్రెసు కమిటీ పక్షాన 10 వేల నిధి సమర్పింపబడినది

యు పి-ఐ

కాందిశీకులకు నష్టపరిహారం

ప్రణాళిక "సోషలిస్టువ్యవస్థ"పై ఆధారపడిందని ఖన్నా

న్యూఢిల్లీ, జూన్ 9

పశ్చిమపాకిస్థాన్‌నుండివచ్చిన కాందిశీకులకు నష్టపరిహారంఇచ్చే అంశము ప్రణాళిక "సోషలిస్టువ్యవస్థ"పై ఆధారపడిఉన్నదని, ప్రభుత్వం అది సరిపోయినట్లు భావిస్తున్నదని కేంద్రపునరావాసశాఖామంత్రి శ్రీ ఖన్నా ప్రకటించారు.

శ్రీ ఖన్నా వ్రతికానిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ప్రణాళికలో కొన్ని ముఖ్యాంశాలున్నవని నష్టపరిహారపుచెల్లింపుపై రు. 2 లక్షల పరిమితిని ఈ ప్రణాళిక విధిస్తున్నది

వచ్చే కొద్ది రోజులలో నష్టపరిహారానికి దరఖాస్తులు పెట్టుకోవాలని మంత్రి ప్రణాళికకు 5 సంవత్సరాల కాలం పడుతుందని ఆయనన్నారు

భారత వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 9

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ చతుర్థ వార్షిక సమావేశం జూలై 16, 17, 18 తేదీలలో ముద్రాసులో జరుగుతుంది నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బనర్జీదాస్ చతుర్వేది, ఎం పి అధ్యక్షతవహిస్తారు

ప్రతినిధులు 17, 18 తేదీలలో సమావేశమౌతారు కార్యవర్గం ఒక రోజు ముందుగా సమావేశమౌతుంది

గోవాకు ఆంధ్ర సత్యాగ్రహులు

బెల్గాం, జూన్ 9

ఆంధ్రరాష్ట్ర గోవా విమోచన సంఘం ఉద్యమాన్ని విస్తృతం చేయడానికిగాను పురస్కరించబడినట్లు జాతీయ కాంగ్రెసు (గోవా) కార్యాలయానికి చేరిన సమాచారం తెలుపుతున్నది

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, శ్రీ జి పి పుష్పయ్యశాస్త్రి వెంకటేశ్వర కొండపి ఉపాధ్యక్షులుగా శ్రీ జి సూర్యప్రకాశం కోశాధికారిగా జి అచ్యుతరావు, శ్రీ సింగమూనిరాజ గోపాలాచారి ప్రధాన కార్యదర్శులుగా ఈ కమిటీ ఏర్పడింది

గోవా సత్యాగ్రహులవట్ల సానుభూతి కనబరుస్తూ, పోర్చుగీసు ప్రభుత్వ పశుత్వాన్ని ఖండిస్తూ కమిటీ తీర్మానాలు చేసింది. గోవాపై పోలీసు చర్యగైకొనాలని కమిటీ భారత ప్రభుత్వాన్ని కోరింది జూన్ 15 తేదీన ఆంధ్ర అంతటా గోవావిమోచనోద్యమం జరుపడానికి నిర్ణయించబడింది

శ్రీ కృష్ణమీనన్

ఈజిప్టులో విందుగుడిచి మాంట్రియల్‌కు ప్రయాణం

లండన్, జూన్ 9

భారతప్రధాన ప్రత్యేక రాయబారి శ్రీ వి. కె కృష్ణమీనన్ నిన్న పదిదాకా డౌనింగ్‌వీధిలో బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్‌తో విందారగించారు

లండన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మిపండిట్‌కూడ పాల్గొన్నారు.

శ్రీ మీనన్ రాత్రి విమానంలో బయలుదేరి మాంట్రియల్, ఒట్టావాలకు వెళ్ళారు.

రైలుక్రిందపడి స్త్రీ మరణం

నాగపూర్, జూన్ 9

30 ఏండ్ల స్త్రీ ఒకామె నాగపూర్ రైల్వే స్టేషన్‌కు ఒక మైలుదూరంలో రైల్వేలైను దాటబోగా బొంబాయికి వెడుతున్న కలకత్తా మెయిల్ క్రింద పడి చనిపోయింది ఈ కారణంగా బొంబాయి మెయిల్ 45 నిముషాల ఆలస్యంగా వచ్చింది.

దేశాభ్యున్నతికి గ్రామాభ్యుదయం

అవసరమని ఒరిస్సా ముఖ్యమంత్రి

బరంపురం, జూన్ 9

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీనబకృష్ణ చౌదరి కమ్యూనిటీ ప్రాజక్టులు, జాతీయ విస్తరణ బ్లాకులపై జరిగే అంతరరాష్ట్రీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ గ్రామ ఆర్థిక వ్యవస్థ చక్కబరచ గలిగితే గాని దేశ స్వాతంత్ర్యం వాస్తవమైనదని కాని, ప్రయోజనకరమునగాని భావించబడుగాదన్నారు పూర్వకాలంలో ఉండుండే సహకారసంతోషవాతావరణం గ్రామాలలో పునఃప్రవేశపెట్టాలన్నారు గ్రామ స్వయం సమృద్ధిని ఆయన సమర్థించారు దీనిని విభిన్న ప్రాజక్టులద్వారా సాధించడానికిగాను ప్రజల హృదయపూర్వక సహకార అవసరం

దేశాభ్యున్నతికి గ్రామాలఅభివృద్ధి అవసరమని, గ్రామాలలో జీవనస్థాయిని హెచ్చింది ఆధునిక పద్ధతుల ప్రవేశపెట్టరాదని ఆయనన్నారు

భారత సాంస్కృతిక ప్రతినిధి వర్గం

ప్రధాని చౌఎన్‌లై ప్రభృతుల స్వాగతం

పెకింగ్, జూన్ 9

కమ్యూనిస్టు చైనాప్రధాని చౌఎన్‌లై నిన్న యిక్కడికి వచ్చిన భారత సాంస్కృతిక సంఘ నాయకుడు, భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ ఉపమంత్రి అయిన శ్రీ ఎ కె చందాకు, ఆయన భార్యకు స్వాగతమిచ్చారు. చైనాలో రెండుమాసాల పర్యటనకు గాను యీసాంస్కృతిక ప్రతినిధివర్గం యిక్కడికి వచ్చింది.

భారత ప్రతినిధివర్గంలోని 42 మంది 5 విమానాలలో యిక్కడికి వచ్చారు. సుమారు 6000 మంది చైనా కళాకారులు, విద్యార్థులు విమానాశ్రయంవద్ద వారికి స్వాగతమిచ్చారు ఈ ప్రతినిధి వర్గం చైనాలోని వివిధ ప్రదేశాలలో ప్రదర్శనలిస్తూ గతసంవత్సరం ఇండియాకు వచ్చి ప్రదర్శనలిచ్చిన చైనా కళాకారులుకూడ వీరికి స్వాగతమిచ్చినవారిలో నున్నారు ఇండియా నుండి విదేశాలకు పంపించబడిన ప్రతినిధివర్గా లన్నిటిలోనూ ఇది చాల పెద్దది

తమ పర్యటన భారత, చైనా దేశాల మధ్యగల మైత్రికి ఉదాహరణమని శ్రీ చాందా అన్నారు.

ప్రాచీన అనాగరిక జాతి

అండమాన్ దీవులలో కనుగొనబడిన వైనం

కలకత్తా, జూన్ 9

భారత ఆంత్రాపాలజికల్ సర్వే పరిశోధనా బృందం ఒకటి మొదటిసారిగా అతిప్రాచీనమైన ఒంగ్లె కొండజాతివారితో మైత్రిని కలిగించుకొన్నది ఆ అనాగరికజాతి యింకనూ నివసుల కనుగొనడంగాని రాత్రిపనిముట్లతయారు చేయడంగాని జరగలేదు

ఒంగ్లెజాతివారు 200 మంది వరకు ఉన్నారు వీరు కలకత్తాకు700 మైళ్ళ దూరంలో బంగాళా ఖాతంలో గల అండమాన్ ద్వీపాలలో ఉన్నారు

వారి రక్తపరీక్ష చేయగా అమెరికన్ నీగ్రోలకంటె స్వల్పటి చర్మంగల జాతికి వీరు చెందినట్లు తేలినది

గాలి దుమారానికి 1300 యిండ్లు నేలమట్టం

నిరాశ్రయులకు ప్రభుత్వంచే రు- 50,000 మంజూరి

కలకత్తా, జూన్ 9

గతవారం యిక్కడ పెద్దగాలి దుమారం వ్యాపించగా బర్ద్వాన్ జిల్లాలో వెయ్యి కుటుంబాలు, బిర్భాం జిల్లాలో 300 కుటుంబాలు నిరాశ్రయులైనవి

ఈ సందర్భంలో ఐదుగురు చనిపోయారు ఇంటి పైకప్పులు పూడిపోయి బిర్భాం జిల్లా సూరివద్ద జరిగిన ఈ ప్రమాదంలో నష్టపడినవారికి, బర్ద్వాన్ ప్రజలకు రు 50,000 లను రాష్ట్రప్రభుత్వం మంజూరి చేసింది నష్టపోయిన కుటుంబాలు చాలవరకు తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు చాలూక వారు.

రేడియో

హైద్రాబాదు

411 0 మీటర్లు (730 కిలోసై)

శనివారం, జూన్ 11

ఉ॥ 6 50 *సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 వా॥ 7-15 వె ఆంజనేయులు వీణ, 7-45 వైదుల్ ఆజీజ్ గీత్, 8 00 ఆం॥ 8-15 హిం॥ 8-30 క్వజుర్ జహాన్ ఘజల్ 8-45 ఆంధ్రోనీ మాత్యూస్ వయోలిన్ 9-00*ప్రసార సమాప్తి.

మ॥ 12-30*రాగతరంగిణి[రి]12-50 మ॥ వా॥ 1-00 వె ఆంజనేయులు వీణ 1-30 వాద్యసంగీతము [రి] 1-50 వె. వా॥ 2-00 *ప్రసార సమాప్తి

సా॥ 5-30 *గీతాంజలి బి రామమూర్తి, 5-45 భజనగోష్ఠి శ్రీ హరి, బృందం, 6-00 కర్నాటకమున కార్యక్రమము, 6-30 వచనసుధ [రి], 6-40 స్థానికవార్తలు 6 45 గ్రామసీమ, భజనగోష్ఠి శ్రీ హరి, బృందం 7-00 వె. వా॥ 7-15 గ్రామసీమ, మేకిరకపు చెరుకుపంట చీడల, తెగుళ్ళ నివారణ ప్రసంగము జి రామారావు, వ్యవసాయదారులనుండి లేఖ, 7-45 క వా॥ 8-00 మార్కిస్టాం పరిశీలన ప్రసంగం, 8-15 క్వజుర్ జహాన్ గీత్ 8-30 వైదుల్ ఆజీజ్ ఘజల్, 8-45 క్వజుర్ జహాన్ గీత్, ఘజల్, 9-00 ఆం॥ వా॥ 9-15 ఉ॥ వా॥ 9-30అఖిల భారత సంగీత కార్యక్రమము [త్రిల్లీనుండి రి లే], శాస్త్రీయ సంగీతము, అనవరాజ్ రాజగురు, 11-00*ప్రసార సమాప్తి.

వాడపల్లి వ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కల్దారురోడ్లు)

హైద్రాబాద్ 9-6-1955

120 శేర్ల వల్లా ఇక్కడింటికి

పసుపు	17-0-0	200-0-0
పెసర్లు	23-0-0	24-4-0
దోడ్డుబియ్యం	32-8-0	36-8-0
నెంబర్లు	33-0-0	36 8-0
సాంబర్లు కొత్తది	41-0-0	44-0-0
సాంబర్లు	46 0-0	50-0-0
నూకలు	20-0-0	23-0-0
గాట్టిబియ్యం	26-0-0	28-0-0
కందులు పెద్దవి	27-8-0	29-12-0
కందులు చిన్నవి	25-6-0	26-0-0
మినుములు	31-8-0	34 8-0
లంకలు	19 12 0	20-8-0
పెసలు	23 0-0	24-8-0
ఉలవలు	17-0-0	17-8 0
బెల్లం	23-8-0	28-0-0
తెల్లజొన్నలు	18-8-0	21-4-0
మిరపకాయలు	85-0-0	120-0-0
ఉల్లిగడ్డకొత్తది	7 8-0	9-12 0
చింతపండు	25-0-0	30-0-0
కుసుములు	22-0-0	24-0-0
తెల్లనువ్వులు	50-0-0	60-0-0
ఇలాతిపలుకు చిన్నది (నం॥ 13)		33-0-0
బోధన్‌శక్కరి (నం॥ 13)		88-0-0
ఆముదాలు	26 8 0	26 12-0
పెద్దకందిపప్పు	37-0-0	38 0-0
చిన్నకందిపప్పు	33 0-0	35 0-0
శనగపప్పు	31-0-0	32-0 0
పెసరపప్పు	36 0-0	37 0-0
మినుపపప్పు	50-0-0	52-0-0
లంకపిండి		27-0-0

16 శేర్ల కుణుపు

ధనియాలు	8-8-0	9 0-0
సోపు		3-0-0

12 శేర్ల కుడుపు

అల్లం	7-0-0	7-8-0
యెల్లిగడ్డ	3-8-0	4 0 0
పల్కీసూని		9-14-0

40 శేర్ల కుడుపు

నెయ్యి	85 0-0	95-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవర్కులు పదవ్వడు తెప్పించుకొనవచును

నేటి రాత్రి నేటి రాత్రి
సారథీ చిత్రం
'రోజులు మారాయి'
(తెలుగు)
తారలు - నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.
రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.
నేడు 3 ఆటలు - 2-30, 6-15, 9-30 గం॥
Cima. ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
గోకుల్ పిక్చర్స్ వారి
'వదినెగారి గాజులు'
తా॥ అంజలి, జమున, ఛాయాదేవి, ఇందిరాచార్య, అమర్‌నాథ్, కుటుంబరావు.
సాగర్ ప్యారడైజ్ చౌదరి సుందర్
హైద్రాబాదు సికింద్రాబాదు వరంగల్ ఖమ్మంమెట్టా.
చమ్రియా డిస్ట్రిబ్యూటర్స్

13 వ మహత్తర వారము
ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము
"వాగిన్"
తా॥ వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జీవన్, ముబారక్, క్రిష్ణకుమారి.
దర్శకత్వము నందలాల్ జస్వంతలాల్. సంగీతము హేమంత్‌కుమార్.
దిల్‌షాద్ టాకీస్ -- హైద్రాబాదు.
నేడు 3 ఆటలు - 3-15, 6-15 మరియు 9-30 గం॥

జూన్ 15 వ తేది బుధవారము గొప్ప విడుదల.
లిబర్టి సినిమా — హైద్రాబాదు.
వారి నాల్గవ సంవత్సరపు ఉత్సవ సందర్భమున
రూప్‌కమల్ చిత్రాస్ అధికార్
తా॥ ఉషాకిరణ్, కిషోర్‌కుమార్, రాధాకృష్ణన్ నిరా, యశోధరకట్జు, కమల్, బాలమ్.
లిబర్టి టాకీస్ - హైద్రాబాద్.
Truplx హన్స పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము నేటి రాత్రి

న్యూశాయ్ ప్రొడక్షన్స్ వారి
'దునియ గోల్ హై'
తా॥ శశికల, షమ్మి, రూప్‌మాల, ఓమ్‌ప్రకాశ్, అనిత్‌గుహ, హీరాలాల్.
ప్యాలెస్ హైద్రాబాదు. ప్యారమౌంట్ సికింద్రాబాదు
మ్యూజికల్ ఫిలింరిలీజ్.
Truplx

అజంతా టాకీస్
క్లాక్‌టవర్ దగ్గర
సికింద్రాబాదు
సినిమా ప్రేక్షకలోకమునకు స్వర్గధామము.
త్వరలో తెరువబడుచున్నది
సత్యన్‌బోస్ వారి
'పరిచయ్'

తా॥ అభిభ చార్య, ప్రణితిఘోష్, సజ్జ, శశికల.
దర్శకత్వము - సత్యన్‌బోస్.
Screen సిల్వర్ స్క్రీన్ రిలీజ్.

దినిజాంసుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్
టెండరు నోటీసు
షక్కర్‌నగర్ నుండి హయిదరాబాదుకు లారీల ద్వారా 25,000 బస్తాల పంచదారను ఒక నెలలోపల రవాణా చేయుటకు సీలుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లతో డిపాజిట్టుకొరకు రు 2500/- లు పంపవలెను టెండర్లు ఈ క్రింద సంతకము చేసినవారికి 13-6-1955 తేది సాయంత్రము 2-0 గంటల వరకు అందచేయవలెను.
టెండరులో కొంతభాగముగాని, లేక పూర్తిగాని నిరాకరించే అధికారము మాకు కలదు
సేల్సు డిపార్టుమెంటు,
అబిడ్స్ రోడ్, హైద్రాబాద్-

గుండాయిజము ఎవరిది?

ఇప్పుడు డెం గ్రాము కాంగ్రెసు అధ్యక్షులిట్లు వ్రాస్తున్నారు:-

"జనగామ తాలూకా ఇప్పుడు డెం గ్రాము పంచాయితీబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు పక్షాన 9 సీట్లకు పోటీ చేసిరి. ఈ అభ్యర్థులను కమ్యూనిస్టులు పూర్వపు మాదిరి అల్లరులు చేసి 'ఎర్రడైరిలో మీ పేరెక్కిస్తాము' అలవరిచినవారిని నానా విధాలుగా నిర్బంధపెట్టిరి. అభ్యర్థులను ప్రతిపాదించినవారిని కూడ భయ పెట్టినారు. దీనితో వారివారి యోజకవర్గాలలో ప్రచారము చేసుకోవటము కూడ మానివేసినారు. ఇదియేగాక కాంగ్రెసు సానుభూతిపరులను భీకరులుగా చేసినారు.

ఎన్నికల బహిరంగసభలో ఉత్సాహంగా పాల్గొనుటకు వచ్చే అమాయకపు ఓటర్లను నిర్బంధముగా అడ్డగించినట్లు ఎన్నో సందర్భాలున్నవి.

మే 6 వ తేదీన జరిగిన జాతరా సందర్భమున ఒక పోలీసు కానిస్టేబిల్‌తో గిల్లికజ్జాలు పెట్టుకొనికొట్టారు. ఈ విషయము పోలీసు కూడ దర్యాప్తుచేయుచున్నది.

పోలింగు బూతులకు ఇండ్లు నేకరించడములో చాలకష్టమున్నదని దినవిషయములో మాకు సహాయము చేయవలసిందిగా స్థానిక కమ్యూనిస్టు నాయకులను కోరుకొనగా అందుకు మీ ఇష్టమొచ్చిన స్థలములో పెట్టవచ్చునని మా అక్షేపణేమి లేదని మేము మీకు ఏ మి సహాయము చేయలేమని స్పష్టముగా చెప్పారు. పోలింగు సరళియములో ఎన్నికల చట్టములకు వ్యతిరేకముగా వందరిం బారు, బాధ్యతగల కమ్యూనిస్టులు.

పూర్వము కమ్యూనిస్టులు చేసిన అహాయిత్యాలు భీతి ప్రజలలో ఇంకా వుంది. కాంగ్రెసు వాండ్లు ఎన్ని విధాలు అన్న భయంవల్ల నోరు మూసుకొని కూర్చున్నారు. పోలీసువారి పుణ్యమా అంటు నాకమాత్రమైన ప్రశాంతముగా ఎన్నికలు జరిగినాయని చెప్పవచ్చు. ఎన్నికలు అయినరోజు పోలీసువారు కాంగ్రెసు కార్యకర్తలు ఎక్కడివారక్కడికి పోగా నే కమ్యూనిస్టువారు చేసుకున్న ప్లాన్ ప్రకారము గాండ్ల జల్లయ్య అనేవ్యక్తిని విద్యార్థుల పైకి రెచ్చగొట్టినారు. ఈ జల్లయ్య అనే వ్యక్తి, ఈ గ్రామమునకు వచ్చినప్పుడల్ల ఎవరితో ఏదో అరాచకము లేపుతు. ఈవ్యక్తి విద్యార్థులను బాగమోదాదన తెలిసి శ్రీ సుదర్శన్‌రెడ్డి రాంచెంద్రా రెడ్డిగార్లు పంచాయతి రెచ్చకుండ అదుపులో పెట్టుటకు వచ్చినారు. వారి ప్లాన్ ప్రకారము శ్రీ సుదర్శన్‌రెడ్డిపేరు గల అభ్యర్థిని పెదబడి కర్రలతో బాది చేతకన్న గడియారము [నెం. 6711-64] రు. 200 కాగలది లాగకొనారి. దీనివల్ల ప్రజలు రెచ్చిపోయిరి.

ఇన్నిదినాల అరాచకాలు లేవదీసి ప్రజల్ని కాంగ్రెసువారిని నిలబడ్డ కమ్యూనిస్టుఅభ్యర్థులని భయపెడుతు కిరాతకాన్యాయ లుజరిగినవని "సమయము" పత్రికలో 21-5-55 తేదీన ప్రచురించినారు.

అండమాన్‌దీవుల్లో విద్యాపరిస్థితి

కలకత్తా, జూన్ 9

భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ర్‌గురు సభ్యులుగల విద్యాసర్వేకమిటీ ఒక నెలపాటు అండమాన్, నికోబార్ దీవుల్లోని విద్యాపరిస్థితులను సర్వేచేసి తిరిగివచ్చింది.

అండమాన్, నికోబార్ దీవుల్లో కొండితీకులకు పునరావాసం కల్పింపబడి ఉండున ఆదీవుల్లోకూడా విద్యావకాశాలను విస్తృతపరచవలసిన ఆవశ్యకతను కేంద్రప్రభుత్వంగుర్తించి ప్రొ॥ ఎ. ఎన్. బోస్ అధ్యక్షతన ఒకకమిటీని ఏర్పాటు చేసింది.

ప్రస్తుతం అక్కడివున్నా పోర్టుబ్లెయిర్‌లో మాత్రం ఒక హైస్కూలు ఉంది. అందు వెయ్యి మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉత్తర అండమాన్లలో ఒకటి, నికోబార్‌లోని మూసీలో ఒక జి - రెండు మిడిల్ స్కూళ్ళు ఉన్నాయి. ఇవి కాక 29 ప్రాథమిక పాఠశాలలు కూడా కలవు.

- ప్రొ॥ బోస్ కమిటీ జులై నెలలో కేంద్రానికి తమ నివేదికను సమర్పించగలదు. (యు. పి. ఐ)

తపాలా అసౌకర్యము

వెంటూరు, జూన్ 6

అచ్చంపేట తాలూకా వెంటూరు గ్రామములో మూడు మాసములపూర్వము ప్రభుత్వముచే తపాలా ఆఫీసు ఏర్పాటు కావించబడినది. ఇంతవరకు ఉంది ఆదాయమే కలుగుచున్నది. కాని ప్రతినిత్యము ఉత్పాతానందువలన ఇచటప్రజలచేసదుపడుగ్రింధాలయమునకు ప్రతినిత్యపు వార్తాపత్రికలు అందకపోవడమే కాకుండా అచ్చంపేటలోనుండు మున్సీగారి అజాగ్రత్తవల్ల ఏ పత్రికలుకూడా సరిగా అందుటలేదు. మేము ఆయా పత్రికల సంపాదకులకు తెలిపిన మేము ప్రతినిత్యము వంపుచున్నామని వ్రాస్తున్నారు కాని మాకు అందడములేదు. ఇదిగాక సోమవారమునాడు వెళ్ళిన తపాలరన్నరును అచ్చంపేటకు తప్పావచ్చు పర్యంతము ఉంచుకొని ఆరోజు వచ్చినటప్పు పంపకుండా శుక్రవారం శనివారము రోజులటప్పు పంపుచేగాని సోమవారపుటప్పు పంపకుండా యున్నారు. మేము హుజూరాబాదుండి తెప్పించు వార్తాపత్రికలు రోజుకొక్కరోజు ఆలస్యముగా అందక మూడు రోజుల తరువాత అందును. కావున పైఅధికారులు వెంటనే చర్యతీసుకొని తపాలా ప్రతినిత్యము వచ్చునట్లు చేయగలరని మేము ప్రార్థిస్తున్నాము. (పి-ఐ)

భారత ప్రభుత్వానికి పోర్చుగీసు ఛాలెంజి?

సత్యాగ్రహోద్యమం తాము సహించబోమని నోట్

న్యూఢిల్లీ, జూన్ 9

భారత సత్యాగ్రహులు గోవాలో ప్రవేశించడంవలన ఏర్పడే తీవ్ర పరిస్థితులను సూచిస్తూ పోర్చుగీసు సార్వభౌమత్వాన్ని యీ రకంగా ఉల్లంఘించరాదనట్లు తీవ్రపదజాలం తీసుకోబడ లవని పోర్చుగీసు ప్రభుత్వం ఒకనోటు పంపించడం- కాని ఈనోటు భారత విదేశాంగశాఖకు ఇంతవరకు చేరలేదు.

భారతప్రభుత్వానికి చేరకముందే రాజకీయ నోట్‌లను ముందుగా ప్రచురించడం పోర్చుగీసు ప్రభుత్వానికి యామూలే. ఈ నోట్‌పై అధికార వర్గాలు వ్యాఖ్యానించవలసి లేదు. కాని రాజకీయ వర్గాలు మాత్రం యీ నోట్ భారత ప్రభుత్వానికి చాలెంజిగా తదని అభిప్రాయపడుతున్నాయి.

అఖిలపక్ష గోవా విమోచన సంఘంవారు యీనోట్‌వల్ల బెదిరేదిలేదనీ ఎంత బెదిరించినా సత్యాగ్రహోద్యమం ఆగదనీ ఇండియాలో ఏదైనా తీవ్ర పరిస్థితి ఏర్పడితే దానికి పోర్చుగీసు అధికారులే బాధ్యులవుతారని అభిప్రాయం వెల్లడించారు. (యు-పి ఐ)

సికింద్రాబాద్, నాందేడు జిల్లా రిటర్నింగ్ అధికారులు

హైదరాబాద్, జూన్ 9

సికింద్రాబాద్, నాందేడ్ జిల్లా రిటర్నింగ్ అధికారులు రాజీనామా లిచ్చినందున వారి స్థానాలకు మాజీ లేశ్వర్ (అడ్వొకేట్). వెంకటరావు దేశముఖ్ ఫోరేడ్కర్‌లను జిల్లా రిటర్నింగ్ అధికారులుగా ప్రభుత్వం నియమించినారు. [యు-పి-ఐ]

న్యూఢిల్లీలో మామిడిపళ్ళ ప్రదర్శనం

న్యూఢిల్లీ జూన్ 9

న్యూఢిల్లీలో జులై 9 నుంచి 11 వరకూజరిగే దేశవ్యాప్త మామిడిపండ్ల ప్రదర్శనంలో సుమారు 14 రాష్ట్రాలు పాల్గొనుచున్నాయి. ఈ ప్రదర్శనము ఉత్తర భారతరాష్ట్రాలకు ప్రత్యేకించబడింది. దక్షిణ దేశంలోని రాష్ట్రాల ప్రదర్శనం కిందటి నెలలో బొంబాయిలో జరిగింది. మామిడి కాయలతో తయారుచేసే పోర్కగాయలు, పచ్చళ్ళు, పళ్ళరసంతో తయారుచేసే ఇతర జాతీయాలనుకూడ గృహిణులు ఇందులో ప్రదర్శించ వీలున్నది.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సమావేశం 17 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది.

ద్వితీయ ప్రణాళికలో సాంఘిక సేవ

రాష్ట్రంలో 3 కోట్ల విలువగల స్కీముల తయ్యారీ

హైదరాబాద్, జూన్ 9

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రమందు సాంఘిక సేవా శాఖ కృషికై 3 కోట్ల విలువగల ప్రణాళికలు తయారు చేయబడినట్లు తెలుస్తున్నది.

పెక్కుమంది తరగతుల కమిషన్ సిఫారసుల ననుసరించి యీ ప్రణాళికల వివరాలు ఆధారపడి ఉంటాయని ఒక అధికార ప్రతినిధి అన్నారు.

ప్రస్తుత పరిస్థితులకు అనుకూలించే స్కీములను ఆలోచించేందుకు శ్రీ డి. జి. బిందూ యీనెల 23 న రాష్ట్ర సాంఘిక సేవాశాఖ అధికారులను కలుసున్నారు. ఇటీవలగా సాంఘిక సేవాశాఖ శ్రీబిందూ నిర్వహణ కిందికి వచ్చిన విషయం పాఠకులకు తెలిసినదే. (యు-పి-ఐ)

అట్లీ భవిష్యత్తు

డైలీ హెరాల్డు అభిప్రాయం

లండన్, జూన్ 9

ఈసేవరికాలంలోగాని, శిశిరకాలం మొదటి భాగంలోగాని క్లెమెంటు అట్లీ బిటిష్ కార్మికపక్ష నాయకత్వాన్ని వదలుకుంటాడని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. లేబర్ పార్టీ పత్రిక 'డైలీ హెరాల్డు' మాత్రం పార్టీ కోరినంతకాలం అట్లీ నాయకత్వం నిర్వహించగలడని వ్రాసింది.

ఈమధ్యక్లెమెంటుఅట్లీ విశ్రాంతిగా నాయకపదవికి ఎన్నిక కాగలడని- కాని ఆ సంగతులు కాలంలోతిరిగి క్రొత్త ఎన్నికలు జరుగుతాయి. ఇక తనభవిష్యత్తును తేల్చవలసిందిగా క్లెమెంటు అట్లీ (72) లేబర్ ఎం.పి- లనుకోరాడు. వారు 4,5 నెలల్లోనే అభిప్రాయం తేల్చగలరు.

అట్లీమాత్రం పదవీవిరమణకు సిద్ధముగానే ఉన్నాడు. కాని ఆయనస్థానానికి ఎవరు రావాలన్నదే ప్రశ్న అని కూడా డైలీ హెరాల్డు వ్రాసింది- (యు పి-ఐ)

విద్యామంత్రి శ్రీగోపాలరావు ఎళ్ళోటే సిమ్లాలో

జరిగే స్థానిక స్వపరిపాలనా గృహనిర్మాణశాఖా మంత్రుల ప్రథమ జనరల్ కౌన్సిల్ సమావేశాలకై 21 వ తేదీన బయలుదేరి ఢిల్లీ వెళ్ళి తిరిగి జులై 2 న హుజూరాబాద్ వస్తారు.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి

డా॥ ఎమ్. చెన్నారెడ్డి గారు 11 వ తేదీ ఉదయం బయలుదేరి ముధిర వెళ్ళి రెండు రోజులు పర్యటించి 12 వ తేదీ సాయంత్రం తిరిగివస్తారు.

తెలుగు భాషా సమితి

1955-56 వ సంవత్సరం ఉత్తమరచనకు బహుమతులు

హైదరాబాద్, జూన్ 9

ఆంధ్రప్రభుత్వము వారిచే తెలుగు భాషాసమితిద్వారా ఈక్రింది విషయములపై తెలుగులో ఉత్తమ రచనలకు 1955-56 సంవత్సరానికి బహుమతులు ఇవ్వబడును.

1. ఆంధ్ర వాగ్గేయకారులు, వారి రచన: శాళ్ళపాకవారు, క్షేత్రయ, త్యాగరాజు, గోపన - రామదాసు- సిద్ధులప్రకాశానను, ఎడ్ల రామదాసు, దూదేకులసిద్దప్ప, ఆదిభట్ల నారాయణదాసు, కాలాజీదాసు, మొదలయిన వారి రచనలు, వారిసంగీత సాహిత్య పాండిత్య విశేషములు మొదలయినవి ఉండవలెను.

2. యోగశాస్త్రము- ఆంధ్రదేశ ఖనిజసంపద: భూగర్భశాస్త్ర లక్షణములు. ఖనిజముల వివరణము ఆంధ్రదేశములందలి ఖనిజముల వివరణము: ఎక్కడెక్కడ ఎట్టి ఖనిజములు కలవో, ఏయే ఖనిజములవలన మన దేశమునకు ఎట్టి మేలు కలుగగలదో, ఎవి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభమును చేకూర్చగలవో, ఏయే ఖనిజములు ఏయే ఘన కార్యములకు తోడ్పడగలవో ఈ మొదలయిన విషయములుండవలెను.

3. బాల సాహిత్యము - నాటికల సంపుటి: నాటికల సంపుటి - ఆరింటికి తక్కువ కాకుండ ఎన్నియన్నను సరియే. 10, 12 సంవత్సరముల బాల బాలికలకు అర్థమయినవిగను ఉండవలెను. ఇంకను పూర్వము 1955 జూన్ మాసమునకు పూర్వము రేడియో ప్రసారమునకు రచింపబడియున్నవి పంపరాదు.

4. కావ్యము - ప్రకృతి శోభను వర్ణించు పద్యములు యొక్కువగా గల కావ్యము. ఇందు మధ్య మధ్యను కథలు, సన్నివేశములు, ప్రసంగములు ఉండవచ్చును గాని కావ్యము కథాప్రాధాన్యము కలది కాకూడదు. మొత్తము మూడు వేల పద్య వచనములకు తక్కువ కాని కావ్యమై యుండవలెను.

5- ఆంధ్ర శిల్పము, తెలుగు దేశములో తెలుగువారి శిల్పశాస్త్ర లక్షణములు, వికాసము, పరిస్థితి, చరిత్ర తెలుపవలసి యుండును. తెలుగుదేశపు శిల్పకళమీద విదేశ ప్రభావ మున్నది. లేనిది చర్చించి, ఆంధ్ర శిల్ప కళా ప్రభావము పూర్వదేశ, ద్వీప కళమీద ఎంతవరకున్నది వివరించవలెను. శిల్ప కళా సంపదకు నిలయములైన ప్రదేశములు, ఆయా యుగములలోని వాటి చరిత్ర వివరించవలెను.

6. ఆరాధనసంబంధమైనశాస్త్రము, కృషి- తోటలలోనుండగల పూలచెట్లు పండ్లచెట్లు ఎట్టివో, వాటిని ఎట్టులు శ్రద్ధగలదేని పెంచవలెనో వాటివలన ప్రయోజనములు ఎట్లుండునో, వ్యాపార రీత్యా ఏవి ఎట్లు ఉపయోగపడగలవో- ఈ మొదలయిన విషయములుండవలెను.

పుస్తకాలు 1955 ఏప్రిల్ ఒకటవ తేదీకి, తెలుగు భాషాసమితి కార్యదర్శి, 27 యూనివర్సిటీ బిల్డింగ్స్, హుజూరాబాద్, 8 అండజేయాలి. ప్రతిపుస్తకము విషయములోని ఉత్తమ గ్రంథ సంకలనము. 500 బహుకరించబడును.

శ్రీయవిషయములకుసంబంధించిన గ్రంథాలలో తైలవరళముగానూ, సామాన్య ప్రజానీకానికి సులభోధకంగానూ, తెలుగు నుడికారమునకు కట్టుగానూ ఉండవలెను. సాంకేతిక పదములు నాడుకవిషయంలో ఈ వరకే వాడుకలోనికి వచ్చిన తెలుగు పర్యాయ పదములు లభించగా, అంతర్జాతీయ భారిభాషిక పదములను గానివాడవచ్చును. తెలుగుపదములను వాడినచో ముందటి సారి ఇంగ్లీషుమూలమును ప్రక్కన చూపవలెను. అట్టిపద పట్టికలను, ఆంగ్లమూలములతో సహా అనుబంధములో చేర్చవలెను.

పోటీలోపాల్గొనువారు తాము గుర్తించవలసిన అంశాలను తెలుగు భాషాసమితికి వ్రాసి తెలుసుకోవచ్చును.

ఇండియా రష్యాల మధ్య రేడియో టెలిఫోను సర్వీసు

న్యూఢిల్లీ, జూన్ 9

భారతదేశం రష్యాలమధ్య నేరుగా రేడియో టెలిఫోను సర్వీసుకు 4 వ తేదీన ప్రారంభోత్సవంజరిగింది. ఇది భారత దేశంయొక్క సముద్రాంతర వార్తా ప్రసార సౌకర్యాల పథకంలో ముఖ్యమైనది.

ఈ క్రొత్తసర్వీసును ప్రారంభిస్తూ రష్యా, భారతదేశాల కమ్యూనికేషన్స్ శాఖాధికారుల పరస్పరం అభినందన సందేశాలు పంపుకొన్నారు.

ఈసర్వీసుతో భారతదేశానికి ఏదేశాలతో గల రేడియో టెలిఫోను సర్వీసులన సంఖ్య 14 అయింది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం భారతదేశం విదేశాలకుమాత్రం నేరుగా రేడియో టెలిఫోను సర్వీసు వుండేది.

అబద్ధ వార్త ఖండన

కంది, జూన్ 9

కంది గ్రామ పంచాయతీ సభ్యుడు శ్రీ చంద్రారెడ్డి గారిలా తెలుపుచున్నారు:

"తాలూకా సంగారెడ్డి కంది గ్రామ పంచాయతీ యెన్నికల విషయంలో ది 31.5.55 తేదీ గోలుకొండ పత్రికలో ప్రచురింపబడినవార్త అబద్ధము. కంది గ్రామపంచాయతి యెన్నికలలో పోటీ జరిగినది నిజమే కాని వ్యక్తిగతంగా పోటీ జరిగినది. కంది గ్రామములో కాంగ్రెసుసంస్థతప్ప యితర సంస్థలు యేలాటివి లేవు." —

హిమాలయ శిఖరమెక్కిన స్కాటిష్ మహిళల రాక

న్యూఢిల్లీ, జూన్ 9

హిమాలయాల్లో ఇంతవరకుమనుషులు ఎవరూఎక్కి ఉండని శిఖరాన్ని (22000 అడుగులు) ఎక్కిన ముగ్గురు స్కాటిష్ మహిళలు నేడు భూమ్మీదకు దిగివిరిగి పోతూ యీ నెల ఢిల్లీ చేరారు.

వీరు గత నెలలో యీ శిఖరాన్ని అధిరోహించారు- (యు-పి-ఐ)

ప్రధాని నెహ్రూ అండమాన్ల పర్యటన

కలకత్తా, జూన్ 9

భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ యీ సంవత్సరం శీతాకాలంలో అండమాన్‌దీవులను పర్యటించగలరని తెలియవచ్చింది.

న్యూయార్క్ ప్రత్తి

న్యూ యార్క్, జూన్ 9

ప్రారంభం	33 91
ముగింపు	33.58

ప్రకటన

ది జయ్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్

[కలకత్తా]

మాన్యుఫాక్చరర్స్

జ్యోతి హరికన్ లాన్‌టరన్స్



JYOT1

ఆన్ని సైజులలోను జ్యోతి లాంటరన్స్ గొప్ప స్టాకులో మా సికింద్రాబాదుడిపో వద్ద దొరుకునని ప్రకటించుటకు సంతసించుచున్నాము.

కావలసిన వ్యాపారస్తులు, సంప్రదించగలరని కోరుచున్నాము.

దిజయ్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్

డిపో

142 ప్రెండర్‌ఘస్ట్‌రోడ్, సికింద్రాబాద్-(ద)

A. A. [స్యార్‌డైజ్ టాకీస్ సమీపమున]

ప్రకటన

నేషనల్ ఎక్సటెన్షన్ సర్వీసు బ్లాకులలో సోషియల్ ఎజుకేషన్ ఆర్గనైజర్లు ఉద్యోగములకొరకు అభ్యర్థులకు ఇంటర్వ్యూనేయు తేదీ 1955 జూన్ 14 వ తేదీ నుంచి జూన్ 17 వ తేదీకి మార్పు చేయడమైనదని ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది.

[సం.] రీజియనల్ డైరెక్టర్, రీసెటిల్మెంటు అండ్ ఎంప్లాయిమెంటు,

సైఫాబాదు, హైద్రాబాదు-పక్కన.

గొప్ప ఆకర్షణీయ నటనా చిత్రము

గ్యాన్‌ముఖర్జి కానుక

'సర్దార్'

(గ్యాంగ్ లీడర్)

తా॥ బినారాయ్, ఆశోక్‌కుమార్, నిగార్, జగ్‌దీప్‌సేటి, తివారి, మిస్రా, మురాద్.

నిర్మాత దర్శకుడు: గ్యాన్‌ముఖర్జి.

మీ అభిమాన థియేటరుల యందు త్వరలో వచ్చుచున్నది.

కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

హోమివాడియా కానుక

'వీర్ రాజపుతాని'

(గేవాకలర్‌లో మార్చింగ్‌సాంగ్ గల)

తా॥ శకీల, మన్‌హర్ దేశాయ్, మీనాక్షి, బి. ఎమ్. వ్యాస్, బి.పిన్. గుప్త.

దర్శకత్వము:- జె. బి. యమ్. వాడియా.

ఒకే పర్యాయము:-

జమ్‌ఉద్ మహల్ హైదరాబాదు. మనోహర్ సికింద్రాబాదు.

తదుపరి మార్పు: చిత్రలేఖ - బిదర్.

శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్.

Trupix.

నేటిరాత్రి 3 వ వారం నేటిరాత్రి

ఫిల్మిస్తాన్ వారి

'జాగృతి' (హింది)

అభిభట్టాచార్య, బిపిన్‌గుప్త, రతన్‌కుమార్, రాజ్‌కుమార్

దర్శకత్వము:- సత్యేజాబోస్.

సంగీతము:- హేమంతకుమార్.

దీపక్ మహల్ హైదరాబాదు.

నేడు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9 30 Kcll

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

సంగీతము, నృత్యములు, అద్భుత సాహసములతో నిండిన చిత్రము.

ఈగల్ ఫిలిమ్స్ వారి

సఖీలు దేర

తా॥ శశికల, కామ్‌రాన్, కమల్, మెహరకమ్ము, రణ్‌ధీర్.

అశోక్ కమల్ చిత్రా

హైద్రాబాదు. హైద్రాబాదు సికింద్రాబాదు.

మహేశ్వరి ఫిల్మ్స్ విడుదల.

Trupix.

EDITED PRINTED AND PUBLISHED BY [illegible] UNDER N.4, FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.